


సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 187, పేజిలు : 12, వెల రూ. 5/- శనివారం -29 - ఆగష్టు - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA



### నేపాల్‌ను ముంచెత్తిన వరదలు..
## 5 నెలల ముందే హెచ్చరించిన నివేదిక

నేపాల్ వరదల్లో 272 మంది మృతి
ఐదు నెలల ముందే హెచ్చరించిన ఐసీఐఎంఓడీ నివేదిక
హిమాలయాల్లో రెట్టింపైన వేగంతో కరుగుతున్న మంచు
నివేదికలోని హెచ్చరికలే నిజమయ్యాయని శాస్త్రవేత్తల విశ్లేషణ

2లో

## చరిత్రలోనే అతిపెద్ద డ్యామ్ విపత్తు: ఒక్క రాత్రిలో



2లో

### 62 డ్యాములు బద్దలు.. 2.30 లక్షల మంది బలి!

1975లో చైనాలో బాంకియావో డ్యామ్ విపత్తు
టైఫూన్ కారణంగా రికార్డుస్థాయిలో కురిసిన వర్షాలు
ఒక్క రాత్రిలో 62 డ్యాములు ధ్వంసం
దాదాపు 2.30 లక్షల మంది మృతి చెందినట్లు అంచనా
20 ఏళ్ల పాటు నిజాలు దాచిపెట్టిన చైనా ప్రభుత్వం

# అమృత్ 2.0 ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్.. రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు
- ఒంగోలు నగరానికి 24 గంటల తాగునీటి సరఫరాకు శ్రీకారం
- రూ.424.42 కోట్ల అంచనా వ్యయంతో పథకం అమలు
- 51 వేలకు పైగా ఇళ్లకు కొత్తగా కనెక్షన్లు.. 605 కి.మీ. పైప్‌లైన్



ప్రకాశం జిల్లా: ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. మిగతా 2 లో



2లో

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
కేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి
బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా

### దేశ సంపదను పెంపొందించడానికి
# కలిసికట్టుగా కృషి చేద్దాం

## కర్ణాటక విద్యుత్ సంస్థతో సింగరేణి జాయింట్ వెంచర్

ఆ రాష్ట్ర ప్రభుత్వానికి భట్టి ప్రతిపాదన
బంగారం, రాగి సర్వే పనుల ప్రారంభం



హైదరాబాద్: సింగరేణి, కర్ణాటక విద్యుత్ సంస్థ (కేపీసీఎల్) సంయుక్త భాగస్వామ్యంతో (జాయింట్ వెంచర్) కలిసి పనిచేద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. బెంగళూరులో కర్ణాటక ఇంధనశాఖ మంత్రి కె.జె.జార్జ్‌తో ఆయన సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, సాంకేతికత మార్పిడిపై ఈ సందర్భంగా చర్చించారు. సమావేశంలో కర్ణాటక అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గౌరవ్ గుప్తా, కేపీసీఎల్ ఎండీ రాజేంద్ర చోళన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో బొగ్గు తవ్వకంలో సింగరేణి సంస్థతో కేపీసీఎల్ కలిసి పనిచేస్తే బాగుంటుందని భట్టి ప్రతిపాదించగా.. జార్జ్ సానుకూలంగా స్పందించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ ప్లాంట్లకు తెలంగాణ బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని జార్జ్ కోరగా భట్టి సానుకూలంగా స్పందించారు. మిగతా 2 లో

## ఒంగోలులో మహనీయుల స్ఫూర్తి.. 20 విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

### జిల్లా సంస్కృతికి ప్రతీకగా ఒంగోలు గిత్త విగ్రహం ఆవిష్కరణ

- మహనీయుల సేవలను భావితరాలకు తెలియజేయడమే లక్ష్యమన్న లోకేశ్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు
- వివిధ రంగాలకు చెందిన మహనీయుల విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు



అమరావతి: సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఒంగోలు నగరంలో భారీ కార్యక్రమం జరిగింది. నగరంలోని కిమ్స్ హాస్పిటల్ పై ఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను మిగతా 2 లో



2లో

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం.. మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!

అసెంబ్లీలో దీర్ఘకాల సంప్రదాయాన్ని పక్కనపెట్టిన సీఎం విజయ్
తన కుర్చీ నుంచి లేచి మంత్రుల మధ్య కూర్చుని ఆశ్చర్యపరిచిన వైనం
ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్న సభా వర్గాలు
సభలో అధికారులు ఉండాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష నేత ఉదయనిధి

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు

- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ
- 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితా వెల్లడి
- విలువైన భూముల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు మిగతా 2 లో

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

### సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత

- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు
- ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్: కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో మిగతా 2 లో

### రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు
# రేవంత్ కు ఉంటాయి

- రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ.. రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ
- రేవంత్ తో పాటు ఆయన అల్లుడు, మనవడికి రాఖీ కట్టిన సురేఖ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల మిగతా 2 లో



2లో

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్
ఓవర్సీస్ విద్యానిధి కింద 350 మందికి అవకాశం
బీసీ విద్యార్థులు 250 మంది, ఈబీసీలు 100 మంది
సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు

## నేపాల్‌ను ముంచెత్తిన వరదలు..
# 5 నెలల ముందే హెచ్చరించిన నివేదిక

నేపాల్: నేపాల్‌ను ఇటీవల అతలాకుతలం చేస్తూ 272 మంది మృతికి కారణమైన ఆకస్మిక వరదలపై ఐదు నెలల ముందే ప్రమాద ఘంటికలు మోగాయి. ఖాట్మండు కేంద్రంగా పనిచేసే 'ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్‌మెంట్' (×జ×మీణ) ఈ ఏడాది మార్చిలోనే హిందూకుష్ హిమాలయాల్లో హిమానీనదాలు ప్రమాదకర స్థాయిలో కరుగుతున్నాయని రెండు నివేదికల ద్వారా హెచ్చరించింది. ఐసీఐఎంఓడీ నివేదిక ప్రకారం, 2000వ సంవత్సరం నుంచి హిందూకుష్ హిమాలయాల్లో మంచు కరిగే వేగం రెట్టింపు అయింది. 1975 నుంచి ఇప్పటివరకు దాదాపు 27 మీటర్ల మందంపాటి మంచు పొర కరిగిపోయింది. 1990-2020 మధ్య కాలంలో ఈ ప్రాంతంలోని హిమానీనదాలు తమ మొత్తం విస్తీర్ణంలో 12 శాతం, మంచు నిల్వల్లో 9 శాతాన్ని కోల్పోయాయి. కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి విషమించే ప్రమాదం ఉందని, ఈ ప్రక్రియను తిరిగి పూర్వస్థితికి మళ్లించడం సాధ్యం కాకపోవచ్చని కూడా ఆ నివేదిక స్పష్టం చేసింది. నేపాల్ వరదలకు గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు జరుగుతున్నప్పటికీ, శాస్త్రవేత్తలు కొన్ని అంశాలను ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గతంలో కేవలం మంచు కురిసే 4,000 మీటర్ల ఎత్తైన ప్రాంతాల్లో ఇప్పుడు వర్షాలు కురవడం, వేగంగా మంచు కరగడం, ఎత్తైన శిఖరాల నుంచి మంచు-రాళ్ల చరియలు విరిగిపడి నదుల్లో కలవడం వల్లే ఈ ఆకస్మిక వరదలు సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల మంచు కరిగి, నేల వేడెక్కడం మూలంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోందని ఐసీఐఎంఓడీ నిపుణుడు మహ్మద్ ఫరూక్ అజమ్ పేర్కొన్నారు. ధ్రువ ప్రాంతాల తర్వాత ప్రపంచంలోనే అత్యధిక మంచు నిల్వలు హిమాలయాల్లోనే ఉన్నాయి. వీటిని "ఆసియా వాటర్ టవర్స్" అని పిలుస్తారు. ఇక్కడి నుంచి ప్రవహించే 10 ప్రధాన నదీ వ్యవస్థలపై సుమారు రెండు బిలియన్ల మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.

# చరిత్రలోనే అతిపెద్ద డ్యామ్ విపత్తు: ఒక్క రాత్రిలో
## 62 డ్యాములు బద్దలు.. 2.30 లక్షల మంది బలి!

ఢిల్లీ: నేపాల్‌లో సంభవించిన తాజ వరదల నేపథ్యంలో, ప్రకృతి ప్రకోపానికి మానవ నిర్మిత కట్టడాలు చిక్కితే జరిగే విధ్వంసానికి చైనాలోని బాంకియావో డ్యామ్ ఉదంతమే ఒక ప్రబల నిదర్శనం. ప్రపంచ చరిత్రలోనే అత్యంత దారుణమైన డ్యామ్ వైఫల్యంగా ఇది మిగిలిపోయింది. ఈ ఘోర విపత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 1975 ఆగస్టులో వచ్చిన 'నీనా' టైఫూన్ ప్రభావంతో చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో రికార్డు స్థాయి వర్షాలు కురిశాయి. కేవలం 24 గంటల వ్యవధిలోనే 1,000 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో బాంకియావో డ్యామ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆగస్టు 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యామ్ పైనుంచి నీరు పొంగిపొర్లి, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే అది కుప్పకూలిపోయింది. దీని ఫలితంగా సుమారు 701 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో జనావాసాలపై విరుచుకుపడింది. ఈ ఉద్ధృతికి సమీపంలోని సిమన్‌తాన్ డ్యామ్‌తో పాటు మొత్తం 62 ఆనకట్టలు ఒకదాని తర్వాత ఒకటి పేకమేడల్లా కూలిపోయాయి. ఈ జల ప్రళయానికి తక్షణమే సుమారు 26,000 మంది బలవ్వగా, అనంతరం ఏర్పడిన కరవు, అంటువ్యాధుల కారణంగా మొత్తం మృతుల సంఖ్య 2.30 లక్షలకు చేరిందని అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. అయితే, చైనా ప్రభుత్వం ఈ మహా విషాదం తాలూకు వివరాలను దాదాపు రెండు దశాబ్దాల పాటు ప్రపంచానికి తెలియకుండా అత్యంత గోప్యంగా ఉంచింది. 1951-52 మధ్య కాలంలో నిర్మించిన ఈ డ్యామ్‌ను ఒకప్పుడు 'ఐరన్ డ్యామ్' అని పిలిచేవారు. కానీ నిర్మాణ లోపాలు, అధికారుల వైఫల్యాలు, సరైన సమయంలో హెచ్చరికలు జారీ చేయకపోవడం వంటివి ఈ ఘోర విషాదానికి ప్రధాన కారణాలని విశ్లేషణలు వెల్లడించాయి. ఈ ఘటన జరిగిన సుదీర్ఘ కాలం తర్వాత, పాత డ్యామ్ స్థానంలో 1993లో నూతన ఆనకట్టను నిర్మించారు.

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ గా
# బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజలతో పాటు ఇతర ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..
# మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర అసెంబ్లీలో ఓ కొత్త సంప్రదాయానికి తెరలేపారు. శాసనసభలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పద్ధతికి భిన్నంగా, తన కోసం కేటాయించిన ప్రత్యేక కుర్చీని వీడి, మంత్రుల కోసం ఉన్న వరుసలో వారి పక్కనే కూర్చుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన సభలో ఆసక్తికర చర్చకు దారితీసింది. సాధారణంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రికి స్పీకర్ కుర్చీకి దగ్గరగా, ప్రత్యేకమైన, విశాలమైన కుర్చీని కేటాయిస్తారు. మంత్రులు వారి సీనియారిటీ ప్రకారం సీఎం పక్కన మొదటి వరుసలో కూర్చుంటారు. వారికి ఎదురుగా ప్రతిపక్ష నేత, ఇతర శాసనసభాపక్ష నేతలు ఆసీనులవుతారు. ఇది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. అయితే, నిన్న మధ్యాహ్నం జరిగిన సమావేశంలో సీఎం విజయ్ అనూహ్యంగా తన కుర్చీ నుంచి లేచి, సభా నాయకుడైన మంత్రి కేఏ సెంగొట్టయాన్, మరో మంత్రి ఆదవ్ అర్జున మధ్యలో కూర్చున్నారు. సాధారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొద్దిసేపు తమ సహచరులతో మాట్లాడేందుకు స్థానాలు మారడం సహజమే. కానీ, ఒక ముఖ్యమంత్రి తన అధికారిక కుర్చీని వీడి మంత్రుల సీట్లో కూర్చోవడం ఇదే మొదటిసారని, గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇలా చేయలేదని సభా వర్గాలు చెబుతున్నాయి.

### అధికారుల హాజరుపై ప్రతిపక్ష నేత డిమాండ్

ఇదిలా ఉంటే.. అంతకుముందు సభలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల కార్యదర్శులు సభలో తప్పనిసరిగా ఉండేలా చూడాలని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. "గత డీఎంకే ప్రభుత్వ హయాంలో కరూర్ ఘటనపై చర్చ జరిగినప్పుడు అప్పటి సీఎం (ఎంకే స్టాలిన్), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు సభలోనే ఉన్నారు. కానీ ఇప్పుడు సీఎం, కార్యదర్శులు ఎవరూ సభలో లేరు" అని ఆయన ప్రస్తావించారు. దీనిపై మంత్రి ఆదవ్ అర్జున స్పందిస్తూ, కార్యదర్శులు పక్కనే ఉన్న 'వార్ రూమ్' నుంచి సభ్యుల ప్రసంగాలను నోట్ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే, ఉదయనిధి వాదనతో స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఏకీభవించారు. ఇకపై కీలక చర్చల సమయంలో సీనియర్ అధికారులు సభలో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, సీఎం విజయ్ ఉదయం కొన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, ఆ తర్వాతే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని తెలిసింది.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..
# విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

హైదరాబాద్: విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది. మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్..
# రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు

ప్రకాశం జిల్లా: ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరానికి 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. రంగరాయుడు చెరువు వద్ద రూ.424.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను పునర్వ్యవస్థీకరిస్తారు. మొత్తం 605.30 కిలోమీటర్ల పొడవున కొత్త పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించి, 51,340 గృహాలకు నేరుగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా నగరంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందనుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా ఈ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం నిర్ణీత సమయాల్లో కాకుండా 24 గంటలూ నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో సైతం గృహాలను నిర్మించి అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాబోయే పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితాను కూడా ప్రకటించే అవకాశం ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను సేకరించి, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆయా ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..
# రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి సురేఖపై వేటు పడుతుందనే ప్రచారం జరుగుతున్న తరుణంలో, రాఖీ పండుగను పురస్కరించుకుని ఆమె నేరుగా సీఎం నివాసానికి వెళ్లడం విశేషం. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కొండా సురేఖ ఎంతో ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన పండుగ రోజున ఎలాంటి రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినని, రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు, అండదండలు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే శక్తిని, ఆయురారోగ్యాలను ఆయనకు ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నట్లు సురేఖ తెలిపారు.

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

హైదరాబాద్: కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సింగరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బాధితులైన ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## ఒంగోలులో మహనీయుల స్ఫూర్తి..
# 20 విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

అమరావతి: సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఒంగోలు నగరంలో భారీ కార్యక్రమం జరిగింది. నగరంలోని కిమ్స్ హాస్పిటల్ ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే వేదికపై ప్రకాశం జిల్లా సంస్కృతి, పశుసంపదకు ప్రతీకగా నిలిచే ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, మహనీయుల జీవితాలు, వారి సేవలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు నేటి యువతకు, భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా, సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖుల విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం కనిపించేలా ప్రధాన కూడలిలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా మహనీయుల సేవలు, త్యాగాలు, ఆశయాలు ప్రజలకు మరింత చేరువవుతాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తిదాయక విగ్రహాలు ఒంగోలు నగరానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

ఒంగోలు గిత్త.. జిల్లాకే గర్వకారణం

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా, జిల్లా సంస్కృతికి అద్దం పట్టేలా ఒంగోలు గిత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రకాశం జిల్లా పశుసంపదకు, వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, దీని ప్రాముఖ్యతను భావితరాలకు పరిచయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ఉగ్ర నరిసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించిన విగ్రహాల వివరాలు:

రాజకీయ, స్వాతంత్ర్య సమరయోధులు: రొండా నారపరెడ్డి (మాజీ మంత్రి, ఎంపీ), దర్శి చెంచయ్య (స్వాతంత్ర్య సమరయోధుడు), మాదాల నారాయణ స్వామి (మాజీ ఎంపీ, ఎమ్మెల్యే) సామాజిక సేవకులు, విద్యావేత్తలు, అధికారులు: కత్తి చంద్రయ్య (ప్రకాశం జిల్లా తొలి కలెక్టర్), వరదా శ్రీరాముల నాయుడు (ఒంగోలు తొలి పురపాలక సంఘ అధ్యక్షులు), బివియల్ నారాయణ ('పావలా డాక్టర్'), క్లౌ జాన్ ఎవరెట్ (సామాజిక సేవకులు), గోరంట్ల వెంకన్న (మహాదాత), శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రావిడ భాషాశాస్త్ర పితామహులు), బండారు రామారావు (నాటక సమాజ నిర్వాహకులు). కళా, సాహిత్య రంగ ప్రముఖులు: భానుమతి రామకృష్ణ (బహుముఖ ప్రజ్ఞాశాలి, నటి), గరికపాటి వరలక్ష్మి (నటి, గాయని), టి. కృష్ణ (విప్లవ దర్శకులు), షేక్ చినమౌలానా (నాదస్వర విద్వాంసులు), నీలంరాజు వెంకట శేషయ్య (పాత్రికేయులు, సాహితీవేత్త), ధారా రామనాథ శాస్త్రి (నాట్యావధాని), నాగభైరవ కోటేశ్వరరావు (కవి, రచయిత), కలేకూరి ప్రసాద్ (దళిత కవి, రచయిత), పైడి తెరేష్ బాబు (దళిత సాహితీవేత్త, కళాకారులు), మల్లవరపు జాన్ (కవి, రచయిత).

# ఒంగోలు సమీపంలో రాడిసన్ 5 స్టార్ హోటల్
## శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రకాశం జిల్లా పర్యటన సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించి ఒక కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఒంగోలు పరిసర ప్రాంతమైన చదలవాడ వద్ద రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'రాడిసన్' 5 స్టార్ హోటల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రసిద్ధ రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రతిష్ఠాత్మక హోటల్ రూపుదిద్దుకోనుంది. ఒంగోలు ప్రాంతంలో ఏర్పాటు కాబోతున్న మొదటి అంతర్జాతీయ బ్రాండెడ్ 5 స్టార్ హోటల్ ఇదే కావడం విశేషం. 151 విలాసవంతమైన గదులు, మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్లు, ప్రీమియం బార్, లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్ వంటి అత్యాధునిక సదుపాయాలతో దీనిని తీర్చిదిద్దుతున్నారు. అంతేకాకుండా, బిజినెస్ టూరిజం విస్తరణకు అనుగుణంగా 2,100 చదరపు మీటర్లకు పైగా విశాలమైన స్థలంలో భారీ బ్యాంకెట్ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి-16కి అత్యంత సమీపంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ వల్ల పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రతినిధులు, పర్యాటకులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విలాసవంతమైన 5 స్టార్ హోటల్ రాకతో ఒంగోలు, దాని పరిసర ప్రాంతాల్లో హాస్పిటాలిటీ, టూరిజం, రవాణా, సేవా రంగాల్లో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం లోకేశ్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, వారి నుంచి వినతులను స్వీకరించారు. రక్షా బంధన్ సందర్భంగా పలువురు మహిళా కార్యకర్తలు లోకేశ్‌కు రాఖీలు కట్టి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'లేక్ ఒంటారియో' పేరు మార్పు..
# 'లేక్ అమెరికా'గా ప్రకటించిన ట్రంప్

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా, కెనడా సరిహద్దుల్లో ఉన్న గ్రేట్ లేక్స్‌లో ఒకటైన 'లేక్ ఒంటారియో' పేరును 'లేక్ అమెరికా'గా మారుస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ సరస్సు అత్యంత కీలకమని, దాని ప్రాధాన్యతను గుర్తించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 30 రోజుల్లోగా ఈ పేరు మార్పు ప్రక్రియను పూర్తి చేయాలని అమెరికా అంతర్గత వ్యవహారాల కార్యదర్శిని, భౌగోళిక నామకరణాల బోర్డును ఆదేశించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను ట్రంప్ తన ఉత్తర్వుల్లో స్పష్టంగా వివరించారు. "గ్రేట్ లేక్స్ పరిరక్షణలో అమెరికానే గొప్ప సంరక్షకుడిగా ఉంది. అమెరికా అందిస్తున్న భద్రత, పెడుతున్న పెట్టుబడులు లేకపోతే ఈ మంచినీటి వ్యవస్థ నౌకాయానానికి, వినోదానికి ఈ స్థాయిలో అందుబాటులో ఉండేది కాదు" అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో గ్రేట్ లేక్స్ పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ కోసం అమెరికా దాదాపు 4 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టిందని, కెనడా పెట్టుబడులు చాలా తక్కువని ఆయన అన్నారు. గ్రేట్ లేక్స్‌లో మంచును తొలగించే 11 నౌకల్లో 9 అమెరికా కోస్ట్ గార్డ్ నిర్వహిస్తున్నవేనని గుర్తుచేశారు. చారిత్రకంగా, వాణిజ్యపరంగా, రక్షణాపరంగా కూడా ఈ సరస్సు అమెరికాకు ఎంతో ముఖ్యమని ట్రంప్ తెలిపారు. న్యూయార్క్‌లోని ఓస్వెగో చారిత్రక కోటగా, సెయింట్ లారెన్స్ సీవే నుంచి అమెరికాలోకి వచ్చే మొదటి ఓడరేవుగా నిలిచిందని ప్రస్తావించారు. ఈ సరస్సు నీటిని తాగునీటి అవసరాలకు, విద్యుత్ ప్లాంట్లకు వినియోగిస్తున్నారని, లక్షలాది అమెరికన్ల ఉద్యోగాలకు ఈ ప్రాంతం ఆధారమని తెలిపారు. అయితే, ఈ పేరు మార్పు కేవలం అమెరికా ఫెడరల్ ప్రభుత్వ వినియోగానికి మాత్రమే వర్తిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ పటాలు, పత్రాలు, ఒప్పందాలు, అధికారిక సమాచారంలో మాత్రమే 'లేక్ అమెరికా' అనే పేరును వాడతారు. కెనడా, అంటారియో ప్రావిన్స్, అంతర్జాతీయ సంస్థలు లేదా ప్రైవేట్ మ్యాప్ ప్రొవైడర్లు ఈ కొత్త పేరును ఉపయోగించాల్సిన అవసరం లేదు. ట్రంప్ ఒక భౌగోళిక ప్రాంతం పేరు మార్చడం ఇదే మొదటిసారి కాదు. 2025 జనవరిలో 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో' పేరును ఫెడరల్ అవసరాల కోసం 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తూ ఆయన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## 'నిప్పుతో చెలగాటం ఆడొద్దు'..
# బ్రిటన్‌కు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్

ఢిల్లీ: ఉక్రెయిన్‌కు బ్రిటన్ అందిస్తున్న సైనిక సాయం మరింత పెరగడంపై రష్యా తీవ్రంగా స్పందించింది. బ్రిటన్, ఫ్రాన్స్ తీరు ప్రమాదకరంగా మారుతోందని హెచ్చరించింది. తమ దేశానికి చెందిన స్టార్మ్ షాడో క్షిపణులను ఉక్రెయిన్‌లోనే తయారు చేసుకునేలా బ్రిటన్ సాంకేతిక పరిజ్ఞానం అందించనుంది. ఈ నిర్ణయం యుద్ధాన్ని మరింత తీవ్రం చేసే అవకాశం ఉందని రష్యా ఆందోళన వ్యక్తం చేసింది. రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా బ్రిటన్, ఫ్రాన్స్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాలు 'నిప్పుతో చెలగాటం ఆడుతున్నాయి' అని హెచ్చరించారు. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిస్పందన తప్పదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లోనే స్టార్మ్ షాడో క్షిపణులను తయారు చేసుకునే సాంకేతికతను బ్రిటన్ ఇవ్వనుందని లండన్ ప్రకటించింది. దీంతో పాశ్చాత్య దేశాల నుంచి క్షిపణుల సరఫరాపై ఉక్రెయిన్ ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సుదూర ప్రాంతాల్లో దాడులు చేసే సామర్థ్యం పెరుగుతుంది. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిగా ఉక్రెయిన్‌లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న బ్రిటన్ సైనిక స్థావరాలపైనా దాడులు జరిగే అవకాశం ఉందని జఖరోవా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు బ్రిటన్-రష్యా మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో రష్యా-నాటో మధ్య ఉద్రిక్తతలపైనా చర్చ జరుగుతోంది. రష్యా నాటో సభ్యదేశంపై పరిమిత దాడికి ప్రయత్నించే అవకాశం ఉందన్న అమెరికా నిఘా అంచనాలపై వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను రష్యా ఖండించింది. నాటోతో తలపడేందుకు తమ దేశం సిద్ధమవుతోందన్న ప్రచారంలో వాస్తవం లేదని క్రెమ్లిన్ స్పష్టం చేసింది.

## శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ..
# నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో తిరుమల కొండపై రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ సిబ్బంది నిరంతరాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఇక నిన్న (గురువారం) మొత్తం 66,437 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 26,771 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ద్వారా రూ.4.45 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## 2036 ఒలింపిక్స్‌పై కేంద్రం ఫోకస్..
# ఆతిథ్య బిడ్‌పై అమిత్ షా సమీక్ష

ఢిల్లీ: భారత్‌లో అంతర్జాతీయ క్రీడా సంబరాలకు రంగం సిద్ధమవుతోంది. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఆ దిశగా సన్నాహకాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఒలింపిక్స్ బిడ్డింగ్ ప్రక్రియ పురోగతిని, క్రీడల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ఒలింపిక్స్‌తో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2029లో జరగనున్న పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌ను కూడా అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశం అనంతరం అమిత్ షా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను నిర్వహించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ డెస్టినేషన్‌గా నిలబెట్టడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, గుజరాత్ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. అహ్మదాబాద్‌లో క్రీడల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లపై అధికారులు అమిత్ షాకు వివరించారు. ఇటీవల గ్లాస్గోలో 2026 కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన తర్వాత, తదుపరి ఆతిథ్య నగరంగా అహ్మదాబాద్ తరఫున గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కామన్వెల్త్ గేమ్స్ పతాకాన్ని అందుకున్న విషయం విదితమే.

# సీఆర్‌డీఏ భేటీలో పలు ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు

అమరావతి: అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సీఆర్‌డీఏ 65వ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం పురపాలక శాఖ మంత్రి నారాయణ మీడియాకు వివరాలను వెల్లడించారు.

### ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇవి:

అమరావతిలో అత్యాధునిక లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి రూ. 596 కోట్లు కేటాయింపు. కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల కోసం రూ. 1,430 కోట్లు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల లేఅవుట్‌లలో బీటీ (తారు) రోడ్ల అభివృద్ధి. అమరావతి నుంచి మంగళగిరికి తాగునీటి సరఫరా ప్రాజెక్టు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐఓసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి సంబంధించిన అనుమతులు. వీటితో పాటు భూ సమీకరణలో భాగంగా రెండో దశలో భూములిచ్చిన రైతులకు కూడా రుణమాఫీ ప్రయోజనాన్ని వర్తింపజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. 2026 జనవరి 6వ తేదీ లేదా అంతకంటే ముందు రుణాలు తీసుకున్న రైతులకు ఈ నిర్ణయం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## దేశ సంపదను పెంపొందించడానికి
# కలిసికట్టుగా కృషి చేద్దాం

మొదటి పేజి తరువాయి

బంగారం, రాగి వెలికితీసి దేశ సంపదను పెంచుదాం..

కర్ణాటకలోని దేవదుర్గ్ గని నుంచి బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించడానికి కలిసికట్టుగా కృషి చేద్దామని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా దేవదుర్గ్ తాలూకా లింగదహల్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రాగి, బంగారం అన్వేషణ (సర్వే) కార్యక్రమాన్ని గురువారం భట్టి ప్రారంభించారు. సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క ఖనిజ అన్వేషణ ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ (అన్వేషణ) హక్కులను దక్కించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ బంగారం, రాగి విరివిగా లభిస్తే యువతకు ఉపాధి లభించడమే కాకుండా శీఘ్రగతిన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఆఫీస్‌ను, హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని బంధం ఉందని భట్టి పేర్కొన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో సింగరేణి అధికారులు సేకరించిన వివిధ రకాల ఖనిజ నమూనాలతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లింగదహల్లి గ్రామంలోని పరమానంద శివాలయంలో ఆయన పూజలు నిర్వహించారు.

# ఫైబర్ అధికంగా లభించే ధాన్యాలు ఇవే.. వీటిని తీసుకుంటే ఎంతో మేలు..



ఆహారంలో ఉండే ఫైబర్ (ఇఅమ్ఖీతీఎ ఖీఇఎతీవ) శరీరానికి ఎంతో అవసరమైన పోషక పదార్థం. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, పప్పుధాన్యాల్లో ఇది సమృద్ధిగా లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపరచడం, వ్యర్థాల తొలగింపు, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ, కొలెస్ట్రాల్ తగ్గించడం, ఎక్కువసేపు తృప్తిగా ఉంచడం వంటి అనేక ప్రయోజనాలు ఫైబర్ వల్ల లభిస్తాయి. అయితే ఫైబర్ ను చాలా మంది తక్కువగా అంచనా వేస్తారని నిపుణులు చెబుతున్నారు. ధాన్యాలను ఫైబర్ పరిమాణం ఆధారంగా ర్యాంక్ చేస్తూ సరైన ఆహార ఎంపికలు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ పరంగా ధాన్యాలు ఏయే స్థానాల్లో ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

## బల్గర్, స్టీల్-కట్ ఓట్స్, పర్ల్ బార్లీ..

ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాల్లో మొదటి స్థానంలో బల్గర్ ఉంది. ఇది అధిక ఫైబర్ కలిగిన సంపూర్ణ ధాన్యం. జీర్ణక్రియకు సహాయపడటంతో పాటు, జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. తక్కువ క్యాలరీలతో ఎక్కువసేపు తృప్తిగా ఉంచి బరువు నియంత్రణకు దోహదపడుతుంది. సాధారణంగా ఉడికించి తింటారు, అయితే వేయించడం, బేక్ చేయడం లేదా రోస్ట్ చేయడం కూడా చేస్తారు. రెండో స్థానంలో స్టీల్-కట్ ఓట్స్ ఉన్నాయి. వీటిని ఐరిష్ ఓట్స్ అని కూడా అంటారు. ఇవి ఫైబర్, స్టార్చ్ అధికంగా ఉండటంతో బరువు తగ్గేందుకు అనుకూలం. వీటిని వండడానికి 15-20 నిమిషాలు పడుతుంది. పాయసం వంటి వంటకాలకు ఎక్కువగా ఉపయోగిస్తారు. అలాగే మూడో స్థానంలో పర్ల్ బార్లీ ఉంది. ఇది బార్లీ గింజలపై ఉన్న బయటి పొరను తొలగించిన రూపం. సూపులు, స్ట్యూలు, రిసొట్టో వంటి వంటల్లో దీన్ని ఉపయోగిస్తారు. దీని టెక్చర్ మృదువుగా ఉండటంతోపాటు ద్రవాలను గట్టిపరిచే గుణం ఉంది.

## క్వినోవా, వైల్డ్ రైస్, బ్రౌన్ రైస్..

తర్వాత స్థానంలో క్వినోవా ఉంది. ఇది గ్లూటెన్ లేని ప్స్యూడో-సిరియల్. చాలా ధాన్యాలతో పోలిస్తే దాదాపు రెట్టింపు ఫైబర్ కలిగి ఉంటుంది. జీర్ణక్రియకు మేలు చేయడంతోపాటు, పూర్తి ప్రోటీన్‌గా పనిచేసి ఆకలి నియంత్రణ, రక్త చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది. ఆ తరువాత స్థానంలో వైల్డ్ రైస్ ఉంది. ఇది వాస్తవానికి ఒక గడ్డి విత్తనం. సాధారణ తెల్ల బియ్యంతో పోలిస్తే అధిక ఫైబర్, ప్రోటీన్ కలిగి ఉండటంతో పోషకంగా మెరుగైన ఎంపికగా పరిగణిస్తారు. బ్రౌన్ రైస్ కూడా మంచి ఫైబర్ ఉన్న సంపూర్ణ ధాన్యం. ఇది బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం, రక్త చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. అలాగే పారా బాయిల్డ్ రైస్ అనేది ప్రాసెసింగ్‌కు ముందు గింజను కొంతవరకు మరిగించడం ద్వారా తయారు చేసే బియ్యం. ఈ ప్రక్రియ వల్ల దాని పోషక విలువలు కొంత మెరుగవుతాయి.

## వైట్ రైస్..

ఇక అన్నింటికంటే చివరగా వైట్ రైస్ ఉంది. జాస్మిన్, బాస్మతి వంటి తెల్ల బియ్యాలు ఫైబర్ పరంగా తక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్ తీసుకునే పరిమాణాన్ని ఒక్కసారిగా పెంచకుండా క్రమంగా పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి వారం సుమారు 5 గ్రాముల చొప్పున పెంచడం, తగినంత నీరు తాగడం, భోజనం తరువాత తేలికపాటి శారీరక కదలికలు చేయడం అవసరమని చెప్పారు. ఫైబర్ కేవలం జీర్ణక్రియకే కాదు, మొత్తం మెటబాలిజం ఆరోగ్యానికి మద్దతు ఇస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# కోవిడ్ నుంచి కోలుకున్న వారిలో పెరుగుతున్న లంగ్ క్యాన్సర్ కేసులు.. అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన..



కోవిడ్-19 దీర్ఘకాలిక ప్రభావాల గురించి ఇప్పటికే అనేక అధ్యయనాలు వెలుగులోకి వచ్చాయి. తీవ్ర అలసట, బ్రెయిన్ ఫాగ్, శ్వాసకోశ సమస్యలు, గుండె సంబంధిత ఇబ్బందులు వంటి సమస్యలు దీని తరువాత కనిపిస్తున్నాయి. తాజాగా జరిగిన ఒక అధ్యయనం ప్రకారం, తీవ్రమైన కోవిడ్-19 లేదా ఇన్ఫ్లుయెంజా వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు భవిష్యత్తులో ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ పరిశోధనను యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా హెల్త్ సిస్టమ్ శాస్త్రవేత్తలు నిర్వహించి, సెల్ అనే జర్నల్‌లో ప్రచురించారు. ఈ అధ్యయనంలో భాగంగా శాస్త్రవేత్తలు ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తించారు. తీవ్రమైన వైరల్ ఇన్ఫెక్షన్లు శరీరంలోని ఇమ్యూన్ కణాలను రీప్రోగ్రామ్ చేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తుల్లో దీర్ఘకాలిక వాపు ఏర్పడి, ట్యూమర్ పెరుగుదలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఈ పరిస్థితి సంవత్సరాల పాటు కొనసాగవచ్చని పరిశోధకులు వెల్లడించారు.

## ఊపిరితిత్తుల్లో వాపు..

కోవిడ్ లేదా ఫ్లూ తీవ్రంగా వచ్చిన వారికి తరువాత కాలంలో ఊపిరితిత్తుల్లో వాపు కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చేందుకు దారి తీస్తుందని పేర్కొన్నారు. అయితే టీకాలు తీసుకోవడం వల్ల ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) ప్రకారం ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాల్లో అగ్రస్థానంలో ఉంది. పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ ఇది అధిక మరణాలకు కారణమవుతోంది. ఎక్కువ సందర్భాల్లో ఈ వ్యాధి ఆలస్య దశల్లో గుర్తించబడడటం వల్ల చికిత్స అవకాశాలు పరిమితం అవుతున్నాయి. అయితే ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ముందుగానే స్క్రీనింగ్ చేయడం ద్వారా జీవనావకాశాలను మెరుగుపరచవచ్చని ఔనూ సూచిస్తోంది. ఈ అధ్యయనంలో భాగంగా చేసిన ప్రయోగాల్లో తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ల నుంచి కోలుకున్న జంతువుల్లో క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరిగినట్లు కనిపించింది. అలాగే మనుషులపై సేకరించిన డేటాలో కూడా ఆసుపత్రిలో చికిత్స పొందిన కోవిడ్ రోగుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ 1.24 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే స్వల్ప ఇన్ఫెక్షన్లు ఈ ప్రమాదాన్ని పెంచలేదని పరిశోధకులు వెల్లడించారు.

## మారుతున్న ఊపిరితిత్తుల కణజాలం..

మరో కీలక అంశంగా తీవ్రమైన వైరల్ న్యుమోనియా ఊపిరితిత్తుల కణజాలాన్ని మారుస్తుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ప్రో-ట్యూమర్ వాతావరణాన్ని సృష్టించి ట్యూమర్ పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఈ మార్పులు నెలలు లేదా సంవత్సరాల పాటు కొనసాగవచ్చని అధ్యయనం సూచిస్తోంది. ఇప్పటి వరకు పొగ తాగడం వంటి కారణాలు మాత్రమే ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు ప్రమాదంగా భావించారు. అయితే ఈ తాజా ఫలితాల ప్రకారం తీవ్రమైన శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్లను కూడా అదే విధంగా పరిగణించాల్సిన అవసరం ఉందని నిపుణులు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి రోగులకు సిటీ స్కాన్ల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షణ అవసరం కావచ్చని నిపుణులు సూచించారు.

## టీకాలతో తగ్గుతున్న ప్రమాదం..

జీవశాస్త్ర పరంగా పరిశీలిస్తే తీవ్రమైన ఇన్ఫెక్షన్ల తర్వాత న్యూట్రోఫిల్స్, మాక్రోఫేజ్‌లు వంటి ఇమ్యూన్ కణాలు అసాధారణ స్థితిలోకి మారుతున్నాయి. ఇవి క్యాన్సర్‌ను నిరోధించే శక్తిని తగ్గించి వాపును పెంచుతాయి. అలాగే ఊపిరితిత్తుల కణజాలం కూడా మార్పులకు లోనై, మ్యూటేషన్లకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. ఇదిలా ఉంటే టీకాలు ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అధ్యయనం వెల్లడించింది. ముందుగా వ్యాక్సిన్ తీసుకున్నవారిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లు తగ్గడంతోపాటు ఊపిరితిత్తుల్లో జరిగే హానికర మార్పులు కూడా తగ్గినట్లు గుర్తించారు. తీవ్రమైన కోవిడ్-19 లేదా ఇతర వైరల్ న్యుమోనియా నుంచి కోలుకున్నవారు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ముఖ్యంగా పొగ తాగే అలవాటు ఉన్నవారు లేదా ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారు వైద్యుల పర్యవేక్షణలో క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం అవసరం. టీకాలు తీసుకోవడం ద్వారా కేవలం తక్షణ రక్షణ మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రమాదాలను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే పానీయాలు ఇవి.. ఎలా తయారు చేయాలంటే..?

ఆహార జీర్ణక్రియలో కీలక పాత్ర పోషించే జీర్ణాశయం లేదా గ్యాస్ట్రోఇంటెస్టినల్ (+×) ట్రాక్ట్ ప్రధానంగా ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాలను శోషించడం, వ్యర్థాలను బయటకు పంపించడం వంటి పనులు నిర్వహిస్తుంది. అయితే దీని పాత్ర కేవలం జీర్ణక్రియకు మాత్రమే పరిమితం కాదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం రోగనిరోధక శక్తి, మెటబాలిజం, మానసిక ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావం చూపిస్తుంది. జీర్ణ వ్యవస్థలో లక్షల కోట్ల సూక్ష్మజీవులు నివసిస్తాయి, వీటిని కలిపి గట్ మైక్రోబియోమ్ అని పిలుస్తారు. వీటినే మంచి బ్యాక్టీరియా అని కూడా అంటారు. ఈ సూక్ష్మజీవులు ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడటమే కాకుండా, శరీరానికి రక్షణ వ్యవస్థగా కూడా పనిచేస్తాయి. అందుకే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం దెబ్బ తింటే, వ్యక్తి మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.



## జీర్ణక్రియ వల్లనే రావు..

అయితే పోషకాహార నిపుణులు తెలిపిన ప్రకారం అనేక జీర్ణ వ్యవస్థ సమస్యలు కేవలం జీర్ణక్రియ కారణంగానే రావాల్సిన అవసరం లేదు. చాలా జీర్ణ వ్యవస్థ లక్షణాలు కేవలం తప్పు జీర్ణక్రియ వల్ల మాత్రమే రావు అని నిపుణులు చెబుతున్నారు. హైడ్రేషన్, మ్యూకోసల్ రక్షణ, కొన్ని ఫైటోకెమికల్స్ వంటి అంశాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ అంశాలు ఆంత్రం గోడ సమగ్రతను, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆంత్రం గోడను బలపరచడం, జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడం కోసం ఆ వ్యవస్థకు మద్దతు ఇచ్చే గుణాలు కలిగిన పదార్థాలతో తయారయ్యే రెండు ఫంక్షనల్ డ్రింక్స్ రెసిపీలు ఇలా ఉన్నాయి.

## కలబంద, కొబ్బరి నీళ్ల పానీయం..

మొదటి పానీయం విషయానికి వస్తే.. అలో-కోకోనట్ గట్ సూతింగ్ డ్రింక్ గా దీన్ని చెప్పవచ్చు. దీనికి 200 మిల్లీలీటర్ల కొబ్బరి నీరు, 2 టేబుల్ స్పూన్ల తాజా అలోవెరా జెల్, 5-6 తాజా పుదీనా ఆకులు తీసుకోవాలి. ఈ పదార్థాలను 10 నుంచి 15 సెకన్ల పాటు బ్లెండ్ చేసి తాజాగా ఉన్నప్పుడే తాగాలి. అలోవెరాలో ఉండే ఆసెమానన్ వంటి పాలిశాకరైడ్లు ఆంత్రం మ్యూకోసల్ సమగ్రతను కాపాడడంలో సహాయపడతాయి. అలాగే దానిలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అదనంగా కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్స్, తగిన హైడ్రేషన్‌ను అందిస్తాయి. ఇవి సాధారణ గ్యాస్ట్రోఇంటెస్టినల్ పనితీరుకు ముఖ్యం. మరోవైపు పుదీనా ఆకుల్లో ఉండే మెంథాల్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ స్మూత్ మజిల్స్‌ను సడలించడంలో సహాయపడుతుంది.

## అతి మధురం, సోంపు గింజల టీ..

రెండవ పానీయంగా లికోరైస్-ఫెన్నెల్ గట్ సపోర్ట్ టీ ని చెప్పవచ్చు. దీనికి ఒక కప్పు నీరు, పావు టీ స్పూన్ లికోరైస్ రూట్ పొడి (అతి మధురం), అర టీ స్పూన్ సోంపు గింజలు, అర టీ స్పూన్ తురిమిన అల్లం తీసుకోవాలి. ఈ పదార్థాలను 5 నుంచి 7 నిమిషాల పాటు మరిగించి వడకట్టి గోరువెచ్చగా తాగాలి. లికోరైస్ రూట్‌లో గ్లైసిర్రిజిన్, ఫ్లేవనాయిడ్లు ఉండి ఇవి గ్యాస్ట్రిక్, ఆంత్రం మ్యూకోసల్ రక్షణకు సహాయపడతాయి. అదనంగా సోంపు గింజల్లో ఉండే అనెథోల్ ఆంత్రం కండరాల సంకోచాలను తగ్గించి గ్యాస్ ఏర్పడటాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే,అల్లంలో ఉండే జింజరాల్స్ గ్యాస్ట్రిక్ మొటిలిటీని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సౌకర్యవంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఈ రెండు పానీయాలను సులభంగా తయారు చేసుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఈ పానీయాలు ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు

# మొలకలను మీరు ఎలా తింటున్నారు..? నేరుగా తినకూడదు, ఎందుకంటే..?

మొలకలు (స్ప్రౌట్స్) ఆరోగ్యకరమైన ఆహారంగా చాలా కాలంగా మంచి పేరు సంపాదించుకున్నాయి. సలాడ్లు, చాట్స్, బ్రేక్‌ఫాస్ట్ బౌల్స్‌లో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎక్కువగా ముడిగా తింటేనే ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తారు. బరువు తగ్గేందుకు, క్లీన్ ఈటింగ్ డైట్‌లో కూడా స్ప్రౌట్స్‌ను విస్తృతంగా సూచిస్తారు. అయితే ఆహారం ఎంత ముఖ్యమో దాన్ని ఎలా తీసుకుంటామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. స్ప్రౌట్స్ పోషకాలను కలిగి ఉన్నప్పటికీ, ప్రతిరోజూ ముడిగా తినడం మంచిది కాకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముడి మొలకలు తినడంలో ఒక ముఖ్యమైన సమస్య బ్యాక్టీరియా ప్రమాదం. మొలకలు వేడి, తేమ ఉన్న వాతావరణంలో పెరుగుతాయి. ఇదే పరిస్థితులు ఈ.కోలి, సాల్మొనెల్లా వంటి హానికర బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలంగా ఉంటాయి. భారతీయ వంటకాలు

## ప్రోటీన్‌కు ప్రధాన వనరు కాదు..

మొలకలు తయారీ సమయంలో కలుషితం అయితే ఈ బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. కేవలం నీటితో కడగడం వల్ల ఇవి పూర్తిగా తొలగిపోవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే మొలకలను తేలికగా ఆవిరి పట్టించడం లేదా వేయించడం ద్వారా తినడం సురక్షితమైన మార్గంగా భావిస్తున్నారు. స్ప్రౌట్స్‌ను ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారంగా చాలా మంది భావిస్తారు. అయితే ఇది పూర్తిగా నిజం కాదని కూడా నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల స్ప్రౌట్స్‌లో కేవలం 3-4 గ్రాముల ప్రోటీన్ మాత్రమే ఉంటుంది. ఇది ఇతర ప్రోటీన్ వనరులతో పోలిస్తే తక్కువ. అందువల్ల స్ప్రౌట్స్‌ను ప్రధాన ప్రోటీన్ వనరుగా కాకుండా, ఉపాహారంగా మాత్రమే తీసుకోవడం మంచిది. సరైన ప్రోటీన్ కోసం పప్పులు, పనీర్, గుడ్లు, టోఫు, శనగలు వంటి ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం

## సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉంటే..

అంతేకాకుండా ముడి మొలకలు జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపవచ్చు. వీటిలో అధికంగా ఫైబర్, ఫెర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్నవారికి లేదా ×దీూ వంటి సమస్యలు ఉన్నవారికి ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక మొలకలను తేలికగా వండి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతాయి.

## ఎలా తినాలి..?

మొలకలను నిల్వ చేయడం కూడా చాలా ముఖ్యమైన విషయం.



ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల కొంత వరకు తగ్గుతుంది, కానీ పూర్తిగా ఆగదు. అందుకే మొలకలను ఫ్రిజ్‌లో ఉంచి 24 నుంచి 48 గంటల్లోపే ఉపయోగించడం మంచిది. ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచితే అవి చెడిపోయే ప్రమాదం ఉంటుంది. స్ప్రౌట్స్ పోషకాలు ఉన్న ఆహారం అయినప్పటికీ, వాటిని ఎలా తింటామన్నది చాలా ముఖ్యం. ముడిగా కాకుండా తేలికగా వండి తినడం, సరైన విధంగా నిల్వ చేయడం ద్వారా వాటి ప్రయోజనాలను సురక్షితంగా పొందవచ్చని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# ప్రోటీన్లను అధికంగా తీసుకుంటే కిడ్నీలకు నష్టమే.. ఏం జరుగుతుందంటే..?



ప్రోటీన్ శరీర నిర్మాణానికి అత్యంత అవసరమైన పోషక పదార్థం. ఇది కండరాల పెరుగుదల, కణజాలాల పునరుద్ధరణ, అలాగే శరీరంలోని అనేక కీలక విధులను సక్రమంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇటీవలి కాలంలో బరువు తగ్గడం, కండరాలను పెంచుకోవడం లేదా ఫిట్‌నెస్ లక్ష్యాల కోసం హై-ప్రోటీన్ డైట్‌లు విస్తృతంగా ప్రాచుర్యం పొందాయి. అయితే, అవసరానికి మించి ప్రోటీన్‌ను దీర్ఘకాలం తీసుకోవడం వల్ల కిడ్నీలపై ఒత్తిడిని పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీలు రక్తాన్ని శుద్ధి చేసి వ్యర్థాలను బయటకు పంపే ముఖ్య అవయవాలు. శరీరం ప్రోటీన్‌ను విభజించే సమయంలో నైట్రోజన్, యూరియా, క్రియాటినిన్ వంటి వ్యర్థ పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ పదార్థాలను తొలగించేందుకు కిడ్నీలు ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. ప్రోటీన్ తీసుకునే పరిమాణం పెరిగితే కిడ్నీలపై పడే పని కూడా పెరుగుతుంది. ఆరోగ్యవంతమైన కిడ్నీలు కొంతవరకు దీనిని తట్టుకోగలిగినా, దీర్ఘకాలంలో అధిక ప్రోటీన్ వినియోగం కిడ్నీ నష్టం కలిగించే అవకాశం ఉంది.

## దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి వచ్చే అవకాశం..

ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారికి హై-ప్రోటీన్ ఆహారం మరింత ప్రమాదకరం. ఎక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కిడ్నీలు శుద్ధి చేయాల్సిన వ్యర్థాలు పెరుగుతాయి. ఇది కిడ్నీ పనితీరును మరింత దెబ్బతీసే అవకాశం ఉంటుంది. అందుకే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి (జఖణ) ఉన్నవారికి వైద్యులు సాధారణంగా మితమైన ప్రోటీన్ తీసుకోవాలని సూచిస్తారు. ప్రస్తుతం ప్రోటీన్ పౌడర్లు, సప్లిమెంట్ల వాడకం పెరిగింది. ముఖ్యంగా బాడీ బిల్డింగ్ చేసే వారు వీటిని అధికంగా తీసుకునే సందర్భాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రోటీన్ అధికంగా తీసుకోవడం వల్ల కిడ్నీ పనితీరు తగ్గిపోవడం, మూత్రంలో ప్రోటీన్ వెలువడటం (ప్రోటీన్యూరియా) వంటి సమస్యలు తలెత్తవచ్చు. అదనంగా డీహైడ్రేషన్, కిడ్నీ రాళ్లు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

## వైద్యుల సలహా అవసరం..

కనుక హై-ప్రోటీన్ డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు, మధుమేహం లేదా అధిక రక్తపోటు ఉన్నవారు, వృద్ధులు, అలాగే ప్రోటీన్ సప్లిమెంట్లు వాడేవారు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. ప్రోటీన్ శరీరానికి అవసరమైనప్పటికీ, దాన్ని సమతుల్యంగా తీసుకోవడం అత్యంత ముఖ్యం. వ్యక్తి బరువు, జీవనశైలి, శారీరక శ్రమను బట్టి రోజువారీ ప్రోటీన్ అవసరం మారుతుంది. కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, మంచి కొవ్వులు వంటి ఇతర పోషకాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడేందుకు పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరం. ముఖ్యంగా క్రియాటినిన్, వ+ఖీ=, మూత్ర పరీక్షలు చేయించుకోవడం ద్వారా కిడ్నీ పనితీరును అంచనా వేయవచ్చు. హై-ప్రోటీన్ డైట్ తీసుకునే వారు ఈ పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవడం మంచిది. మొత్తానికి ప్రోటీన్ అవసరం ఉన్నప్పటికీ అధికంగా తీసుకోవడం కిడ్నీలకు హానికరం కావచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# మెదడుకు అసలైన విశ్రాంతి ఇవ్వడం అంటే ఏంటి.. ఏం చేయాలి..?

ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో చాలామంది మానసికంగా అలసిపోయాం అని చెబుతుంటారు. అయితే ఈ అనుభూతి నిజమైన అలసట కాకపోవచ్చు. ఎక్కువ సందర్భాల్లో అది జ్ఞానాత్మక ఒత్తిడి (కాగ్నిటివ్ ఓవర్లోడ్) అయి ఉండవచ్చు. ఉదయం లేవగానే మెదడు సమాచారం ప్రాసెస్ చేయడం ప్రారంభిస్తుంది. నోటిఫికేషన్లు, మెసేజ్‌లు, సంభాషణలు, పనుల గడువులు, చుట్టూ ఉండే శబ్దం, డిజిటల్ కంటెంట్ వంటివన్నీ దృష్టిని ఆకర్షిస్తాయి. శారీరక అలసటలా ఇది స్పష్టంగా కనిపించదు. మెదడు ఇప్పటికే తీసుకున్న సమాచారాన్ని ప్రాసెస్ చేయకముందే మరిన్ని ఇన్‌పుట్‌లను స్వీకరిస్తూనే ఉంటుంది. ఈ నిరంతర ఉద్దీపన ప్రభావం కాలక్రమేణా బయటపడుతుంది. దృష్టి లోపించడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం, చిరాకు, సృజనాత్మకత తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలా మంది దీనిని మెంటల్ డ్రెయిన్ గా భావించినా, అసలు కారణం మెదడుపై అధిక సమాచారం భారం పడటమే.

## నిరంతరం పనిచేయదు..

మనిషి మెదడు నిరంతరం పని చేయడానికి రూపొందించబడలేదు. శరీర కండరాలకు విశ్రాంతి అవసరమైనట్లే, మెదడుకూ విరామం అవసరం. ఈ విరామాలు సమాచారాన్ని సరిచేయడానికి, భావోద్వేగాలను నియంత్రించడానికి, ఆలోచనలను క్రమబద్ధం చేయడానికి సహాయపడతాయి. అయితే చాలామంది



సోషల్ మీడియా స్క్రోలింగ్ లేదా టీవీ చూడడాన్ని విశ్రాంతిగా భావిస్తారు. కానీ ఇవి కూడా మెదడును ఉద్దీపన చేస్తాయి. చిత్రాలు, శబ్దాలు, సమాచారం వంటివి మెదడును పనిచేయించే కారణంగా, ఇది నిజమైన విశ్రాంతి కాదని నిపుణులు చెబుతున్నారు.

## ఏం చేయాలి..

మెదడుకు నిజమైన విశ్రాంతి ఇవ్వాలంటే ఉద్దేశపూర్వకంగా నిశ్శబ్ద సమయాన్ని కేటాయించాలి. నిశ్శబ్దంగా కూర్చోవడం, శ్వాసపై దృష్టి పెట్టడం, ధ్యానం చేయడం, ప్రకృతిలో గడపడం, లేదా ఎలాంటి అంతరాయం లేకుండా ఆలోచనలను స్వేచ్ఛగా ప్రవహించనివ్వడం వంటి చర్యలు మెదడును రీసెట్ చేయడంలో సహాయపడతాయి. అదేవిధంగా నాణ్యమైన నిద్ర కూడా మానసిక శక్తిని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెదడుకు సరైన విశ్రాంతి లేకుండా నిరంతరం పని చేయిస్తే శరీరం స్ట్రెస్ హార్మోన్లను విడుదల చేస్తూనే ఉంటుంది. దీని వల్ల నర వ్యవస్థ ఎప్పుడూ అప్రమత్త స్థితిలో ఉంటుంది. ఈ ఒత్తిడి తక్కువగా అనిపించినా, దీర్ఘకాలంలో మానసిక, శారీరక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చిరాకు, మతిమరుపు, భావోద్వేగ అలసట వంటి సమస్యలు పెరుగుతాయి. మరోవైపు సమయానుకూలంగా విరామాలు తీసుకుంటే దృష్టి పెరుగుతుంది, భావోద్వేగ స్థిరత్వం మెరుగుపడుతుంది, సవాళ్లను సమర్థంగా ఎదుర్కోగల సామర్థ్యం పెరుగుతుంది.

## అలా చేయడం సోమరితనం కాదు..

ఎప్పుడూ బిజీగా ఉండడాన్ని గొప్పగా భావించే సమాజంలో కొంతసేపు ఆగడం చాలా మందికి అసౌకర్యంగా అనిపిస్తుంది. విశ్రాంతి తీసుకుంటే పనితీరు తగ్గుతుందని భావిస్తారు. కానీ నిజానికి ఇది తప్పు అభిప్రాయమని నిపుణులు చెబుతున్నారు. లోతైన విశ్రాంతి సోమరితనం కాదు, అది మెదడుకు అవసరమైన మద్దతు. శారీరక శ్రమ తర్వాత కండరాలు ఎలా పునరుద్ధరించబడతాయో, అలాగే మెదడుకూ విశ్రాంతి అవసరం. సరైన విశ్రాంతి తీసుకున్నప్పుడు, మనుషులు మరింత ఉత్సాహంతో, స్పష్టమైన ఆలోచనలతో, మెరుగైన పనితీరుతో తిరిగి పనిలోకి ప్రవేశిస్తారని నిపుణులు సూచిస్తున్నారు.

## శివ పరాశక్తి పీఠంలో ఘనంగా గోపూజలు రాఖీ పౌర్ణమి వేడుకలు



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్ ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 28: శ్రావణ పౌర్ణమి, రాఖీ పౌర్ణమి, శ్రావణ శుక్రవారం పర్వదినాలను పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని శివ పరాశక్తి పీఠంలో శుక్రవారం ఘనంగా గోపూజలు నిర్వహించారు. పీఠంలోని గోవులను పీఠాధిపతి మనోహర్ రాజు



గురూజీ, ఆయన సతీమణి పద్మ దంపతులు పసుపు, కుంకుమ, గంధం సమర్పించి, నూతన వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. గొల్లపల్లికి చెందిన పురోహితులు, జర్నలిస్టు బుగ్గ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంచర్ల పరశురాములు, దేవరాజు, మారవేణి రంజిత్‌తో పాటు బొప్పాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని గోవులకు పూజలు చేశారు. అనంతరం భక్తులు గోవులకు పచ్చగడ్డి, శనగలు, బెల్లం,...

## భూముల రీ సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్





ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్‌బోయినపల్లి మండలం కొత్తపేట గ్రామంలో భూ భారతి కింద రోవర్ యంత్రంతో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ యంత్రం ద్వారా భూముల వివరాలను ఏ విధంగా సేకరిస్తున్నారనే విషయాన్ని సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ భారతి కింద చేపడుతున్న భూముల రీ సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో రీ సర్వే నిర్వహించే విషయంపై రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. భూములకు సంబంధించిన వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ షరీఫోద్దీన్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన యజ్ఞోపవీత ధారణ వేడుకలు



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్‌శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన యజ్ఞోపవీత ధారణ (జంధ్యాల పౌర్ణమి) వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులతో పాటు వివిధ వర్గాలకు చెందిన వారు తమ ఇళ్లలో సాంప్రదాయబద్ధంగా యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించి, మంత్రోచ్ఛారణల మధ్య నూతన యజ్ఞోపవీతాన్ని ధరించారు. బ్రాహ్మణులు గాయత్రీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞోపవీత ధారణ, హోమం, ఉపాకర్మ తదితర వైదిక కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ తనయుడు బుగ్గ సిద్ధార్థ శర్మ సాంప్రదాయబద్ధంగా యజ్ఞోపవీత ధారణ చేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి సందర్భంగా తమ నివాస గృహంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవీత ధారణతో పాటు రాఖీ పౌర్ణమిని కూడా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానుబంధాలను చాటుతూ రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు.

## మొక్కలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి
## మొక్కల ప్రేమికుడు దుంపెన రమేష్‌కు ఘన సన్మానం






ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్, ఆగస్టు 28:మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న మొక్కల, పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్‌ను ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆగస్టు 28న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి మాట్లాడుతూ ప్రకృతి, పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారిని ప్రోత్సహించి సన్మానించుకోవాలని అన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పరశురాములు, అధ్యాపకులు జ్యోతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అగోలం గౌతమీ, బోధనేతర సిబ్బంది విమల్ కుమార్, షాహినా సుల్తానా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోపలికోట హనుమాన్ మందిరంలో యజ్ఞోపవీతం.
### ----- ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్.



అరుణ ప్రభ పత్రిక ప్రతినిధి సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ ంలోరక్షాబంధన్ సందర్భంగా సదాశివపేట లోపలి కోట హనుమాన్ మందిర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞోపవిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లోపలి కోట కుల బాంధవులు యజ్ఞోపవిత కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి, అనంతరం జంజిరాలు మార్చుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోనాగారం పెంటయ్య, బిట్ల ప్రేమ్ కుమార్, మునిపల్లి రామకృష్ణ, పోల పెద్ద సిద్ధిరాములు, మెడికల్ శ్రీనివాస్, పద్మ గణేష్, పద్మ మల్లేశం, పోల శంకర్, మినుపూరి లింగం, కోట రాజేష్, పోల సంగమేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు లోపలి కోట వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మంచాల మండలంలో మల్‌రెడ్డి రంగారెడ్డి గారి పర్యటన

**రూ.2.07కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం**



అరుణ ప్రభ 28ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు శనివారం మంచాల మండలంలో పర్యటించనున్నారు. రూ.2.07కోట్లతో వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొంటారు. తాళ్లపల్లిగూడలో రూ.25.00 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. రూ.25లక్షలతో రంగాపూర్‌లో, మరో రూ.5లక్షలతో లింగంపల్లి గ్రామంలో, అలాగే, రూ.7లక్షల వ్యయంతో తిప్పాయిగూడలో, మరో రూ.5లక్షలతో చిత్తాపూర్‌లో నిర్మించిన సీసీ రోడ్లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి ప్రారంభించనున్నారు. అలాగే, పలుగ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు. జాపాల్, రంగాపూర్, కొర్రవానితండా, చిత్తాపూర్, తాళ్లపల్లిగూడ, తిప్పాయిగూడ, లింగంపల్లి గ్రామాల్లో రూ.20లక్షల చొప్పున నిధులతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు మల్‌రెడ్డి రంగారెడ్డి భూమిపూజ చేయనున్నారు. పర్యటనలో భాగంగా ఎల్లమ్మతాండలో మాందాపురం వీరాంజనేయస్వామి మరియు గణపతి, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు.

# పోలీస్ అన్నకు రాఖీ కట్టిన చిన్నారి అక్షిత!

**రక్షణకు ప్రతీకగా రాఖీ..**

**ఆత్మీయతతో పోలీస్‌స్టేషన్‌కు చేరిన చిన్నారి**

**ఇన్‌స్పెక్టర్ శంకరయ్య కు రాఖీ కట్టి స్వీట్ తినిపించిన అక్షిత**

**సోదరభావం, ప్రేమానురాగాలకు**

**రాఖీ పౌర్ణమి ప్రతీక: ఇన్‌స్పెక్టర్ శంకరయ్య**




అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 28 (అరుణ ప్రభ)రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఓ చిన్నారి పోలీస్ అధికారులను సోదరులుగా భావించి రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకుంది. హయత్‌నగర్‌లో నివసిస్తూ ఏడో తరగతి చదువుతున్న దార్ల అక్షిత తన సోదరుడు హర్షవర్ధన్‌తో కలిసి శుక్రవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శంకరయ్యను కలిసి ఆయనకు రాఖీ కట్టి, స్వీట్ తినిపించింది. అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకుంది.

### పోలీసులపై చిన్నారి ఆప్యాయత

రాఖీ కట్టేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన చిన్నారి అక్షితను ఇన్‌స్పెక్టర్ శంకరయ్య ఆప్యాయంగా పలకరించారు. రాఖీ కట్టిన అనంతరం చిన్నారిని ఆశీర్వదించి అభినందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ నరసింహకు కూడా అక్షిత రాఖీ కట్టి స్వీట్ తినిపించింది. చిన్నారి చూపిన ఆత్మీయతతో పోలీస్ అధికారులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

### సోదరభావానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

రాఖీ పౌర్ణమి సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఇన్‌స్పెక్టర్ శంకరయ్య అన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని.. ఆప్యాయత, బాధ్యత, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల ప్రేమాభిమానాలు, మానవతా దృక్పథంతో మెలగడమే పండుగల అసలు ఉద్దేశమన్నారు. చిన్నారులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అక్షిత వంటి చిన్నారుల్లో ఉన్న ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్షిత, హర్షవర్ధన్‌లకు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

**పోలీస్‌స్టేషన్‌లో పండుగ సందడి**

**రాఖీ పండుగ సందర్భంగా చిన్నారి అక్షిత పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అధికారులకు రాఖీ కట్టడంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది. సోదరభావాన్ని చాటే రాఖీ పౌర్ణమి వేడుకలను చిన్నారులు ఆనందంగా జరుపుకోవడం పలువురిని ఆకట్టుకుంది.**

# ఉపాధ్యాయుల సమస్యల సాధనే లక్ష్యంగా పి.ఆర్.టి.యు టి ఎస్ అడుగులు

**మహబూబాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహణ**

**మరోసారి మిర్యాల సతీష్ రెడ్డి అధ్యక్షులు చాగర్లముడి శ్రీధర్**

**ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక**





అరుణప్రభ 28ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లాలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా నలుమూలల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, సంఘ బలోపేతం, ఉపాధ్యాయుల హక్కుల సాధన, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలే పి ఆర్ టి యు టి ఎస్ ప్రధాన లక్ష్యమని, ప్రాథమిక సభ్యుల మనోబలమే సంఘానికి అసలైన బలమని అన్నారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రసంగంలోని ముఖ్యాంశాలుఎమ్మెల్సీ ఓటు హక్కు ఉన్న ప్రతి పాఠశాలలో, ముఖ్యంగా గురుకులాల్లో పి ఆర్ టి యు టి ఎస్ ప్రాతినిధ్యం ఉండాలని, గురుకుల ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. గురుకులాల పని సమయాల్లో మార్పు, ఈ హెచ్ ఎస్ సౌకర్యం సాధించడంలో పి ఆర్ టి యు టి ఎస్ కృషి చేసిందని, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా చట్టసవరణ కోసం తాను బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. అసాధ్యమనుకున్న అంశాలను సుసాధ్యం చేసిన ఘనత పి ఆర్ టి యు టి ఎస్ దేనని, పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు తీసుకురావడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ స్కీమ్‌ను సాధించుకున్నామని, ఈ నెలలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి సీపీఎస్ రద్దు, నూతన పి ఆర్ సి ప్రకటన సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. 2003 డి ఎస్ సి ఉపాధ్యాయుల ఓపీఎస్ సమస్యకు సెప్టెంబర్ 1లోపు పరిష్కార మార్గం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ తీసుకురావడానికి కృషి చేస్తున్నానని, తద్వారా అర్హులైన ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు లభించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు టి ఎస్ అనేక ఉత్తర్వులు సాధించిందని, 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన జీతాల సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 010 కింద జీతాలతో సహా అనేక ప్రయోజనాలను పి ఆర్ టి యు టి ఎస్ సాధించిందని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. టెట్ ను సంవత్సరానికి రెండు సార్లు, అదనంగా రెండు ఇన్ -సర్వీస్ టెట్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని, అవసరమైతే మాన్యువల్ విధానంలోనైనా టెట్ నిర్వహించి అందరూ అర్హత సాధించే వరకు అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని ప్రకటించారు. సెప్టెంబర్ 1న పెద్ద ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడతామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడి, ఆమరణ నిరాహార దీక్ష వంటి ప్రజాస్వామ్య పోరాట కార్యక్రమాలకు కూడా సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఎప్పటికీ ఉపాధ్యాయుల పక్షాన పనిచేస్తానని స్పష్టం చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ కోసం ఎమ్మెల్సీ వంగ మహేందర్ రెడ్డి పెద్దలు మోహన్ రెడ్డి కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా నూతన నాయకత్వం ఏకగ్రీవ ఎన్నికసమావేశంలో మిర్యాల సతీష్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా, చాగర్లముడి శ్రీధర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఈ సందర్భంగా నూతన జిల్లా నాయకత్వం మాట్లాడుతూ:"మీ నమ్మకం... మా బాధ్యత!మీ ఆశీస్సులు... మా బలం!ఉపాధ్యాయుల సంక్షేమం... మా పరమ లక్ష్యం!"తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం



నిరంతరం కృషి చేస్తామని పి ఆర్ టి యు టి ఎస్ మహబూబాబాద్ జిల్లా శాఖను మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా ప్రముఖుల హాజరుపి ఆర్ టి యు టి ఎస్ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారుఅలాగే ఈ ఎన్నికల కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ బాధ్యులు ఎ ఎఫ్ ఐ టి ఓ వైస్ ఛైర్పర్సన్ శ్రీమతి గీత పి ఆర్ టి యు టి ఎస్ మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సంకా బద్రినారాయణ హాజరై నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారువారి సమక్షంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించబడింది. హృదయపూర్వక కృతజ్ఞతలుమరోసారి జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల నాయకత్వానికి, రాష్ట్ర జిల్లా బాధ్యులకు, ఎన్నికల పరిశీలకులకు, ప్రాథమిక సభ్యులకు, ఉపాధ్యాయులందరికీ, అలాగే ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కి జిల్లా నూతన నాయకత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. మీ ఆదరణ -- మా ఆత్మవిశ్వాసం మీ ఐక్యత -- మా సంఘ బలం మీ సంక్షేమం -- మా నిరంతర కర్తవ్యము ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు సీపీఎస్ రద్దు -- ఓ పి ఎస్ సాధన2003 డి ఎస్ సి ఉపాధ్యాయులకు ఓ పి ఎస్ హెల్త్ స్కీమ్ పూర్తి స్థాయి అమలు నూతన పి ఆర్ సి ఏర్పాటు చేసి అమలు పెండింగ్ డి ఎ బకాయిల విడుదలపారదర్శక పదోన్నతులు, బదిలీలు ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనకేజీబీవీ , మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంఅని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉపాధ్యాయుల హక్కుల సాధనే లక్ష్యంగా పి ఆర్ టి యు టి ఎస్ బలోపేతమే సంకల్పంగ ఉంటామని తెలిపారు

## దెబ్బకు దిగొచ్చిన ప్రభుత్వం ఫలించిన ప్రశాంతన్న కృషి



అరుణప్రభ28 ఇబ్రహీంపట్నంరాందాస్‌పల్లి గ్రామంలోని "సర్వే నంబర్ 41"కు చెందిన రైతులు సెక్షన్ "22–ఏ" కారణంగా ఎదుర్కొంటున్న భూముల సమస్యను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఉదయమే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన హరీష్ రావు ట్విట్టర్ (x) వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సంబంధిత కలెక్టర్ ని ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు.హరీష్ రావు గారి ట్వీట్ అనంతరం రైతుల సమస్యపై ప్రశాంతన్న చేసిన కృషికి అదే రోజు సాయంత్రానికే ఫలితం లభించింది. సర్వే నంబర్ 41ను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఆర్డీవో ఆదేశాలు జారీ చేయగా, ఎమ్మార్వో కార్యాలయం నుంచి అధికారికంగా ప్రెస్ నోట్ కూడా విడుదలైంది.

## పండుగ రోజు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు బంద్

### బడి లేక పోతే బస్సులు బంద్

అరుణప్రభ28 ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా : ఇబ్రహింపట్నం డిపో పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు పండుగ పూట బస్సులు బంద్ తో మహిళలు యువకులు ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు ఆర్టీసీ అధికారులు ఇష్టం వచ్చినట్లు బస్సుల బంద్ చేయడం తో ఇబ్రహింపట్నం, మంచాల యాచారం, కందుకూరు మండల ప్రజలు ఇబ్బందులు పండుగ రోజున హైదారాబాద్ నుంచి వివిధ గ్రామాల కు చెందిన మహిళలు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆర్టీసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండుగ సందర్భంగా స్పెషల్ బస్సుల నడుపుతున్నట్లు గొప్పలు చెప్పుకోవడం కాదు బస్సులు నడపాలని మహిళలు కోరుతున్నారు.

## వైభవంగా వెంకటనాథుడి రథయాత్ర

### శ్రవణా నక్షత్రం సందర్భంగా భక్తులకు అభయమిచ్చిన బాల వెంకటనాథుడు

### గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం



అరుణప్రభ 28 ఆగస్ట్ కలియుగ వైకుంఠ దైవం ఓరుగల్లు నడిబొడ్డున కొలువుతీరిన బాలానగర్ వెంకటేశ్వర స్వామి శ్రవణా నక్షత్ర జన్మదిన సందర్భంగా ఉదయం వేకువజామునే ప్రధాన అర్చకులు స్వామివారి మూలవిరాట్కు వివిధ పంచామృతాలతో అభిషేకించి స్వామికి అత్యంత ప్రీతికరమైన తులసీమాలతో అర్చన చేసిన అనంతరం సప్తవర్ణ సువర్ణ అలంకరణలో భక్తులకు అభయమిచ్చాడు శ్రావణమాసం శ్రవణా నక్షత్రం సందర్భంగా వేకువ జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామికి అత్యంత ప్రీతికరమైనది నామస్మరణ అని ఎవరైతే అనునిత్యం గోవింద నామ స్మరణ చేస్తారో వారిని కరుణిస్తారని పురాణాలు చెబుతున్నట్లు అన్నారు అలాగే శ్రావణమాసం శ్రవణా నక్షత్రంసందర్భంగాబాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి వారిచిన్న రథోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో గోవింద నామస్మరణ మధ్య దేవాలయం చుట్టూ భక్తుల గోవింద నామస్మరణతో అత్యంత వైభవంగా జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు

## ఉద్యోగుల ధర్నాతో దద్దరిల్లిన మానుకోట కలెక్టరేట్ కార్యాలయం

### రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలు కోసం ఉద్యోగుల మహాధర్నా




అరుణప్రభ మహబూబాబాద్ 28 రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల న్యాయపరమైన హక్కులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నేడు మహాధర్నా నిర్వహించారురాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీజీజాక్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో ఈ మహాధర్నా చేపట్టారుప్రధాన డిమాండ్లు- పీఆర్సీని వెంటనే అమలు చేయాలి పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు మరియు డీఆర్‌లను వెంటనే విడుదల చేసి ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాలి.సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్ )ను పునరుద్ధరించాలి.ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి నూతన ఈ హెచ్ ఎస్ ను సరైన రీతిలో అమలు చేయాలి.ఉద్యోగులు, పెన్షనర్ల ఇతర దీర్ఘకాలిక సమస్యలను కూడా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలిప్రభుత్వం ఇకనైనా ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీజీజాక్ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ మరియు కన్వీనర్ మహమ్మద్ రఫీ కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్, మహమ్మద్ రఫీ, ఎం. సతీష్ రెడ్డి, ఎ. మురళీకృష్ణ, సునీల్ రెడ్డి, మహమ్మద్ ఫెరోజ్, బి. రమేష్,జి ప్రసాద్, ఎన్ భాస్కర్, రోహిత్, బి. రాజశేఖర్, గణేష్, ఎ. రవి, లక్ష్మి, బి. వెంకన్న, మైసా నాగయ్య, వి. సత్యనారాయణ, బి. కిరణ్ సింగ్, ఎస్. రమేష్, ముబీన్ అహ్మద్, వీరు నాయక్, మల్లారెడ్డి, కవిత, గీత, నయీమ్ పాషా, శ్రీధర్, యాకూబ్, విష్ణువర్ధన్ రెడ్డి, దేవేందర్ రాజు, సుధాకర చారి, సత్యనారాయణ, నాగముని, తదితర ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

### మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి

### క్రీడలతోనే క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనం

### జిల్లా యువజన క్రీడల అధికారి డా. ఓ. జ్యోతి




అరుణప్రభ మహబూబాబాద్, ఆగస్టు 28:స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, "ఖేలేగా భారత్ -- జీతేగా భారత్" నినాదంతో ఆగస్టు 28 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మహబూబాబాద్‌లోని టి.జి.ఎం.ఆర్.ఎస్ బాలుర పాఠశాల--1లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయిభారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన ఒ క్రీడల అధికారి డా. ఓ. జ్యోతి హాజరై మాట్లాడారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి మరియు శారీరక దృఢత్వం అలవడతాయన్నారుఆరోగ్యవంతమైన జీవన విధానానికి ఆటలు ఎంతో దోహదపడతాయని,విద్యార్థులు క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం



అరుణప్రభ 28 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ స్థానిక మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా శ్రీ శ్రీ గంగా మాత ఆలయ ప్రారంభోత్సవం మరియు గంగా మాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానుకోట శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా



మరియు మాజీ శాసనసభ సభ్యులు శంకర్ నాయక్ గారు హాజరై ప్రసంగించారు అలాగే ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు కవిత గారు కూడా హాజరయ్యారు వీరు గంగామత దేవాలయానికి పూజలు అర్పించి దీవెనలు తీసుకున్నారు ఈ సందర్భంగా మానుకోట పట్టణంలో ఎంతో ఘనంగా గంగా మాత దేవాలయాన్ని ప్రారంభించి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహించుకున్నందుకు గంగపుత్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది వేద పండితుల చేత హోమాలు పూజలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా గంగా మాత విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన గంగపుత్ర మహిళలు గంగమ్మ తల్లికి పూజార్పణలు చేయడం జరిగింది. జిల్లా రాష్ట్రస్థాయి గంగపుత్ర సంఘ బాధ్యులు పాల్గొన్నారు అంతేకాక ఈ ఆలయ ప్రారంభోత్సవానికి పట్టణానికి చెందిన పలువురు కుల సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని పట్టణ గంగపుత్ర సంఘం జిల్లా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు మైసా నాగయ్య గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ పట్టణ గంగపుత్ర సంఘ అధ్యక్షులు దేశబోయిన వెంకటస్వామి కార్యదర్శి ఉపేందర్ ట్రెజరర్ దేశ బోయిన అనిల్ పాల్గొన్నారు మరియు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిట్యాల జనార్ధన్, ఎండి ఖలీల్, ఎండి ఫరీద్, నిమ్మల శ్రీనివాస్ బోళ్ళ రాజుగారు వద్దే బోయిన శ్రీనివాస్ డాక్టర్ గుడి బోయిన గోపీనాథ్ మద్దర్ల రాజన్న చుక్కల పరమేశ్వర్ దేశ బోయిన రవి చుక్కల నాగయ్య డోలి కృష్ణ చుక్కల నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు

## మినీ గురుకులంలో రాఖీ పండుగ



గూడూరు – (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరు పట్టణంలోని మినీ గురుకులంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థిని లు రాఖీ లు కట్టుకొని మిఠాయిలు ను పంచుకున్నారు. మయూరి శ్యామ్ యాదవ్ దాతృతంతో ప్రతీ నెలా క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను 8 మంది విద్యార్థునులతో బారీ కేక్ ను కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు మా తల్లిదండ్రులు దివంగత బండి కృష్ణయ్య బండి వనమ్మ దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మంటపం సహాయ సహకారతో నిర్వహిస్తున్నామని అన్నారు ...... ఈ రాఖీ పండుగను ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో పిల్లలు అందరూ ఈ రాఖీ పండగను జరుపుకొంటారు. ఆ భాగంగానే ఈ మినీ గురుకులం నందు కూడా ఈ రాఖీ పండుగను జరిపి మీరు అందరూ కూడ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో రాఖీ పండుగను నిర్వహించానని అన్నారు . ఏదైనప్పటికీ ఏదైనప్పటికీ భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థాయికి రావాలంటే విద్యే ఏకైక మార్గమని అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడి చదవాలని సూచించారు ..ఈ కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్ యాదవ్ ,మినీ గురుకులం హెడ్ మాస్టర్ కె వి రజని కుమారి , నాన్ టీచింగ్ స్టాఫ్ , ఉపాధ్యాయులు , విద్యార్థులునులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం --

# రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన




లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు.ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన




అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు.స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూముల పై విచారణ చేపట్టాలి
## . గూడూరు వైసీపీ ఇన్చార్జి బూదూరు గురవయ్య




గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ):దేవాలయ భూముల వేలంపాట లో జరిగిన అవకతవకల పై విచారణ చేయించాలని గూడూరు వైసీపీ ఇంచార్జి బూదూరు గురవయ్య డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో దేవాదాయ శాఖ భూములను టీడీపీ నాయకులకు కట్టబెడుతున్నారని అన్నారు...ధర్మరాజులస్వామి దేవస్థానం లో ఒకటిన్నర కోటి అవినీతి జరిగిందని పేర్కొన్నారు..దుకాణాల విషయం లో పెద్ద ఎత్తున అక్రమ వసూళ్లు చేశారని తెలిపారు..నియోజకవర్గం లో ఉన్న అన్ని దేవాలయాల లపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు...కలవకొండ టెంపుల్ లో అవినీతి పై సాక్షాత్తు చైర్మన్ ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేస్తే దానిపై విచారణ చేయలేదని విమర్శించారు....దేవాదాయ శాఖ మంత్రి ఎండోమెంట్ శాఖలో జరుగుతున్న అవినీతిపై దృష్టి పెట్టాలని అన్నారు...ప్రశ్నిస్తే కేసులు పెడతారా... బెదిరింపులకు ఎవరూ బయపడరని స్థానిక ఎమ్మెల్యేకు ఛాలెంజ్ విసిరారు.ఎమ్మెల్యే కు అన్ని విషయాల్లో వాటా ఉంది...అన్ని విషయాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మన్నెం శ్రీనివాసులు , పల్లి కోటేశ్వర రావు , కల్లూరు రవి, ఎల్లా శ్రీనివాసులు రెడ్డి, అట్లా శ్రీనివాసులు రెడ్డి ,ముప్పాల చంద్ర మోహన్ రెడ్డి , వసంత్ కుమార్ రెడ్డి , జనార్ధన్ రెడ్డి , కృష్ణ రెడ్డి, వేణు రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణకు ప్రత్యేక ప్రచార రోజులు



ధర్మవరం, ఆగస్టు 28; అరుణ ప్రభ న్యూస్:ఎస్ఐఆర్--2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఆగస్టు 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార రోజులు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకుని, తప్పులు ఉంటే సవరణలు లేదా అభ్యంతరాలు సమర్పించుకోవచ్చని అధికారులు సూచించారు.18--19 సంవత్సరాల యువత ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని కోరారు.

## నేతన్నల ఖాతాల్లో రూ.25 వేలు వెంటనే జమ చేయాలి



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్):నేతన్న నేస్తం కింద చేనేత కార్మికులందరికీ రూ.25 వేల సాయం వెంటనే అందించాలని చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్ చేశారు.ధర్మవరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ.. జిల్లాలో వేలాది కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం రూ.25 వేలు అందించినట్లు ప్రకటించినా, ఇప్పటికీ చాలా మంది కార్మికుల ఖాతాల్లో నగదు జమ కాలేదన్నారు. అర్హులైన చేనేత కార్మికులందరికీ వెంటనే సాయం అందించాలని కోరారు.కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు
## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులు



ధర్మవరం, ఆగస్టు 28; అరుణ ప్రభ న్యూస్:పట్టణంలోని ఎర్రగుంటలో ఉన్న దేవి నర్సింగ్ హోమ్ అధినేతలు గాజుల నాగమోహన్, డాక్టర్ పద్మావతి కుమారుడు డాక్టర్ గాజుల అభిరాజ్, డాక్టర్ గాజుల మమత జాబిలి ఇటీవల వివాహ బంధంతో ఒక్కటయ్యారు.ఈ సందర్భంగా ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

## రోగులకు భోజన ప్యాకెట్ల పంపిణీ అభినందనీయం



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులకు భోజన, నీటి ప్యాకెట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ దీపేంద్ర నాయక్ అన్నారు.శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులకు స్వీట్లు పంపిణీ చేశారు. పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కీర్తిశేషులు చిప్పల రెడ్డప్ప కుటుంబ సభ్యుల సహకారంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. సేవా సమితి సభ్యులకు సూపరింటెండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల ఆయాలకు, నైట్ వాచ్‌మెన్‌లకు వేతనాలు జమ



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :ధర్మవరం అర్బన్, రూరల్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేస్తున్న 114 మంది ఆయాలకు ఏప్రిల్ నుంచి జూలై వరకు ప్రభుత్వం వారి ఖాతాల్లో వేతనాలు జమ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి బానోత్ గోపాల్ నాయక్ తెలిపారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న 15 మంది నైట్ వాచ్‌మెన్‌లకు ఫిబ్రవరి నుంచి జూలై వరకు వేతనాలు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఎవరికైనా నగదు జమ కాకపోతే మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## యోగ పోటీల విజేతలకు అభినందనలు



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఎం. అశోక్‌కుమార్ అండర్--17 సంప్రదాయ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. అండర్--23 కళాత్మక విభాగం ఏకల ప్రదర్శనలో అంకె కుమారి ద్వితీయ స్థానం సాధించారు.విజేతలను శ్రీ సత్యసాయి జిల్లా యోగాసన క్రీడా సంఘం అధ్యక్షులు గాజుల సోమేశ్వర్‌రెడ్డి అభినందించారు. క్రీడాకారులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పాఠశాలలో ప్రత్యక్షమైన నెమలి.. అటవీశాఖకు అప్పగింత



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోకి శుక్రవారం ఉదయం నెమలి రావడంతో విద్యార్థులు గుర్తించి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు నాగేంద్రకు సమాచారం అందించారు.సుమారు ఏడాదిన్నర వయసున్న నెమలిని ఉపాధ్యాయులు సురక్షితంగా పట్టుకుని ధర్మవరం అటవీశాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం అక్కులప్పమల్ల కాలువ అటవీ ప్రాంతంలో నెమలిని వదిలేశారు. నెమలిని సురక్షితంగా అటవీశాఖకు అప్పగించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 6న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం తెలిపారు.యువర్స్ ఫౌండేషన్, శ్రీ సత్యసాయి జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరులోని నేత్రజ్యోతి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు కంటి వెలుగు అందించడమే లక్ష్యమన్నారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కోశాధికారి వెంకట నాగార్జున, శిబిరం అధ్యక్షులు రాధాకృష్ణ, దాతలు పిన్ను రామకృష్ణ, డాక్టర్ బి.వి. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగలో వెల్లివిరిసిన అన్నాచెల్లెళ్ల అనుబంధం



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :ధర్మవరం టీడీపీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌కు మహిళా నాయకులు, పట్టణంలోని వివిధ వర్గాల మహిళలు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం నియోజకవర్గ అక్కాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని అక్కాచెల్లెళ్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంతో టీడీపీ కార్యాలయంలో సందడి నెలకొంది.

## రాష్ట్రస్థాయి సైకిల్ పోలో పోటీలు ఘనంగా ముగింపు




ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :ధర్మవరం పట్టణం ఎల్‌సీకేపురంలోని యశోద పాఠశాల క్రీడా ప్రాంగణంలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆంధ్రప్రదేశ్ సైకిల్ పోలో పోటీలు ఘనంగా ముగిశాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల బాలబాలికల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా ప్రథమ, అనంతపురం ద్వితీయ, కడప జిల్లా తృతీయ స్థానాలు సాధించాయి. బాలికల విభాగంలో అన్నమయ్య జిల్లా ప్రథమ, శ్రీ సత్యసాయి జిల్లా ద్వితీయ, కడప జిల్లా తృతీయ స్థానాల్లో నిలిచాయి.ఉత్తమ క్రీడాకారులుగా బాలుర విభాగంలో అనంతపురం జిల్లాకు చెందిన నరేందర్, బాలికల విభాగంలో అన్నమయ్య జిల్లాకు చెందిన హర్షిత ఎంపికయ్యారు. విజేతలకు యశోద పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జున బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర సైకిల్ పోలో సంఘం కార్యదర్శి డి. రేవంత్, కోశాధికారి సునీల్, ఉపాధ్యక్షులు ఎర్రన్న, సూర్య పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, కోచ్‌లు, మేనేజర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు మంత్రి సత్యకుమార్




ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :రక్షాబంధన్ పవిత్ర పర్వదినం సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలోని అక్కాచెల్లెళ్లందరికీ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, రక్షణ, బాధ్యతల బంధాన్ని మరింత బలోపేతం చేసే రక్షాబంధన్ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, శుభాలను నింపాలని మంత్రి ఆకాంక్షించారు.

## సూర్య పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :స్థానిక సాయినగర్‌లోని సూర్య ఉన్నత పాఠశాలలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాధా సిస్టర్ పాల్గొని అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమ, నమ్మకానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రేమ, ఆప్యాయతలను అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఓం శాంతి శీన, పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, మారుతి, విజయలక్ష్మి, జాహ్నవి, సునీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు శరత్‌కుమార్, పుండరీకృష్ణ మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ విదేశీ సంస్కృతికి ఆకర్షితులు కాకుండా ఉండాలని సూచించారు.అనంతరం విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శ్రీనివాసులు, అకడమిక్ ఇన్‌చార్జి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యా నికేతన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




**ధర్మవరం, ఆగస్టు 28; (అరుణ ప్రభ న్యూస్) :పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్‌లో రక్షాబంధన్ వేడుకలను కరస్పాండెంట్ నిర్మలాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు స్వయంగా తయారుచేసిన రంగురంగుల రాఖీలను ప్రదర్శించి పండుగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా నిర్మలాదేవి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని, రక్షాబంధన్ సోదరసోదరీమణుల అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్లు సూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.**

# ఘనంగా రక్షా బంధన్ వేడుకలు: అన్నదమ్ములకు రాఖీలు కట్టిన సోదరీమణులు




బత్తలపల్లి ఆగస్టు 28(-అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ముల అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ వేడుకలు బత్తలపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. రక్షా బంధన్ అనేది సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీక ,ఉదయం నుంచే మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ సోదరుల ఆయురారోగ్యాలతో తమ అన్నదమ్ములు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వారి ఇళ్లకు చేరుకుని, సోదరుల మణికట్టుకు ప్రేమానురాగాల రాఖీలు కట్టి , రకరకాల స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# సహారా బాధితుల సమస్యపై కేంద్రం స్పందన.. దరఖాస్తు సహకార మంత్రిత్వ శాఖకు బదిలీ


Dated: 19

OFFICE MEMORANDUM

Subject: Transfer of application of Dr. Seepana Gunavati under the Right to In... Act, 2005.

*****

This Ministry has received an application dated 11.08.2026 under RTI Act, ... Dr. Seepana Gunavati on 18.08.2026.

2. As information sought by the applicant pertains to/is more closely related to the ... of the Ministry of Cooperation therefore, the RTI application is being transferred to ... Cooperation under sub- section (3) of Section 6 of RTI Act, 2005 with a request to p... requisite information to the applicant directly. It is requested that if the subject matte... to any other CPIO/Public Authority, the application may further be transferred to that ... directly, under intimation to the applicant.

The applicant has paid the requisite fee in this Ministry vide receipt No. 61... 19.08.2026 (copy enclosed).

Encl. : As above.

Director (Estt. & Vig...
Tel. No.-011-...

To,
Nodal Central Public Information Officer,
Ministry of Cooperation,
...tal Akshya Urja Bhawan,
...GO Complex, Pragati Vihar,
New Delhi-110001.
(MHOME/R/P/26/01361)

Copy for information to:
Dr. Seepana Gunavati,
State Women's Convener

ఆగస్టు,28 శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం ప్రతినిధి హేమరాజు )డాక్టర్ సీపాన గుణవతి కృషికి మరో ముందడుగు -- సహారా బాధితులకు న్యాయం కోసం పోరాటంసోంపేట: సహారా ఇండియాలో తమ కష్టార్జిత సొమ్మును డిపాజిట్ చేసి, తిరిగి చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్న వందలాది మంది బాధితుల సమస్యపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. బాధితుల సమస్యను పరిష్కరించేందుకు నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ సీపాన గుణవతి చొరవతో చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు దాఖలైన దరఖాస్తును కేంద్ర సహకార మంత్రిత్వ శాఖకు బదిలీ చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.సహారా బాధితులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ గతంలో పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించడంతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సుమారు 500 మంది బాధితులతో రెండు పర్యాయాలు నిరసనలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదని తెలిపారు.ఈ నేపథ్యంలో బాధితుల సమస్యను డాక్టర్ సీపాన గుణవతి దృష్టికి తీసుకురావడంతో, ఆమె స్పందించి బీసీ వెల్ఫేర్ రాష్ట్ర అడ్వైజర్ ఎస్.జి. ప్రసాద్ సహకారంతో కేంద్ర హోం శాఖ, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు.అనంతరం సమస్యపై స్పష్టమైన సమాచారం కోసం చట్టం ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖను వివరణ కోరగా, 19-08-2026 తేదీన జారీ చేసిన అధికారిక మెమోరాండం ద్వారా ఈ దరఖాస్తును =× చట్టంలోని సెక్షన్ 6(3) ప్రకారం కేంద్ర సహకార మంత్రిత్వ శాఖకు బదిలీ చేసినట్లు వెల్లడైంది. సంబంధిత సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందించాలని కూడా ఆదేశించింది.ఈ సందర్భంగా నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమశేఖర్ యాదవ్ మద్దు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించకుండా, పార్టీలకు అతీతంగా నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్నామని అన్నారు. సహారా బాధితులకు న్యాయం జరిగే వరకు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కేంద్ర హోం శాఖ నుంచి సహకార మంత్రిత్వ శాఖకు బదిలీ కావడం.. సహారా బాధితుల సమస్యపై ముందడుగుగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



బత్తలపల్లి ఆగస్టు 2-బత్తలపల్లి కేంద్ర పరిధిలోని శ్రీ జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు తన అన్న తమ్ముళ్లకు రాఖీని కట్టి శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం శ్రీ జ్యోతి హై స్కూల్ డైరెక్టర్ ధర్మతేజ, కరస్పాండెంట్ మిడతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ప్రేమ, ఆప్యాయత,ఆనందం వెల్లివిరియాలి.అలాగే రాఖీ కట్టే ఆ చేతుల్లో ప్రేమ ఉండాలి.రాఖీ కట్టించుకునే ఆ చేతుల్లో రక్షణ ఉండాలి.అన్నాచెల్లెళ్ల బంధం ఎల్లప్పుడూ ఇలాగే కలకాలం నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కాటమయ్య,శంకరయ్య, అనిల్,నరేష్,త్రిలోక్,మధు,లక్ష్మి,ధనలక్ష్మి,వీణ,జ్యోతి,ఉమాదేవి, షామీల,అనూష, ధనలక్ష్మి, ఫర్జన,సువర్ణ, నందిని, గీత,మహేశ్వరీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం..

## సర్పంచ్‌కు వాయనం అందించిన నీలం వార్త విలేఖరి రాజేశ్వరి....



అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 28వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యురాలు , సోదరినీలం వార్త పాత్రికేయురాలు నీలం రాజేశ్వరి తన దమ్మపేట తన నివాసంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజాకార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల పూజా సామగ్రితో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.అనంతరం స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి కి సంప్రదాయబద్ధంగా వాయనం అందించి వరలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ.. వరలక్ష్మి వ్రతం ప్రతి మహిళకు ఎంతో పవిత్రమైనదని, కుటుంబంలో సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా చిన్నారుల సందడి





ములుగు/ఆగస్టు 28:రాఖీ పండుగను పురస్కరించుకుని చిన్నారులు ఎంతో ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. రాఖీ కేవలం ఒక దారం మాత్రమే కాదని, సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.చిన్నారులకు రాఖీ పండుగ విశిష్టతను వివరించి, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్న వయసు నుంచే పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రాఖీ కట్టుకున్న అనంతరం చిన్నారులు పరస్పరం మిఠాయిలు పంచుకుని, ఆనందంగా గడిపారు. ఈ వేడుకలతో చిన్నారుల్లో సోదరభావం, ఆప్యాయత, పరస్పర గౌరవం పెంపొందుతాయని తెలిపారు.ఈ రాఖీ పండుగ ప్రతి చిన్నారి జీవితంలో ఆనందాన్ని నింపాలని, అన్నాచెల్లెళ్ల బంధం ఎల్లప్పుడూ ప్రేమానురాగాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ చిన్నారులకు, ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పొరేట్లకు విద్యుత్‌ను అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి

**బషీర్‌బాగ్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి: పిట్టల అర్జున్**

**అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 2:కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్పగించే కుట్రలను**



**అడ్డుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. శుక్రవారం దమ్మపేటలోని సీఐటీయూ కార్యాలయంలో బషీర్‌బాగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. 26 సంవత్సరాల క్రితం చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి ప్రజలపై అధిక భారాలు మోపినప్పుడు కమ్యూనిస్టు పార్టీల పిలుపుతో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు. ఆ పోరాటంలో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.వారి త్యాగాల ఫలితంగానే నేటి వరకు పాలకులు విద్యుత్ చార్జీలను పెంచేందుకు సాహసించలేదన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రాణాలకు తెగించి పోరాడినందువల్లే నేడు ఉచిత విద్యుత్ వంటి పథకాలను పాలకులు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా కార్పొరేట్ల ఒత్తిడితో నూతన విద్యుత్ చట్టాన్ని తీసుకువస్తోందని ఆయన ఆరోపించారు. ఈ చట్టం అమల్లోకి వస్తే మార్కెట్ పరిస్థితులను బట్టి విద్యుత్ ధరలను ఎప్పటికప్పుడు పెంచుకునే అవకాశం బహుళజాతి సంస్థలకు లభిస్తుందని అన్నారు. దీనివల్ల దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ రంగానికి అందుతున్న ఉచిత విద్యుత్ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే పేదలకు అందుతున్న క్రాస్ సబ్సిడీ కూడా లేకుండా పోతుందని తెలిపారు. ప్రజల నిత్యావసరమైన విద్యుత్‌ను కార్పొరేట్లకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, కార్మికులు బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, సత్యవతి, విక్రమ్, లీల, బాబురావు తదితరులు పాల్గొన్నారు.**

# ఆత్మీయంగా రాఖీ కట్టిన బడే నాగజ్యోతి



ములుగు ఆగస్టు 28 రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారికి బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఆత్మీయంగా రాఖీ కట్టారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి



సందర్భంగా లక్ష్మణ్ బాబుకు రాఖీ కట్టి, ఆయన ఆశీస్సులను నాగజ్యోతి అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు, ఆయన సతీమణి, ఏటూరునాగారం సర్పంచ్ శ్రీలత కలిసి నాగజ్యోతికి ఆత్మీయంగా ఆశీస్సులు అందజేసి, సోదర ప్రేమకు గుర్తుగా చీరను బహూకరించారు.రాఖీ పండుగ సందర్భంగా పరస్పరం ప్రేమాభిమానాలు, ఆత్మీయతను పంచుకుంటూ అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధం చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# పండగ రోజే విషాదం.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



కరీంనగర్ జిల్లా, ఆగస్టు 28: పండగ పూట జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సంతోషంగా గడపాల్సిన పండుగ రోజే ఊహించని ప్రమాదం జరగడంతో బాధితుల కుటుంబాల్లో విషాదం నెలకొంది.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మక్త గ్రామ శివారులో శుక్రవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కన్నాపూర్ గ్రామానికి చెందిన కూరపాటి అరవింద్, ముత్తారం గ్రామానికి చెందిన మంద వంశీకృష్ణ ద్విచక్ర వాహనంపై కేశవపట్నం వైపు వెళు_ుండగా.. మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కారును అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ మూలమలుపు వద్ద వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో కూరపాటి అరవింద్‌కు తీవ్ర గాయాలు కాగా, మంద వంశీకృష్ణ కూడా గాయాలతో రోడ్డుపై పడిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పోలీసుల ప్రత్యేక వాహన తనిఖీలు

## పస్రా--మేడారం రోడ్డుపై పోలీసుల స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు!

## పండుగ చేసుకోండిప్రాణాలతో చెలగాటం ఆడొద్దు పోలీసుల హెచ్చరిక

## మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు!

## పస్రా--మేడారం ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు

## పండుగ వేళ రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక దృష్టి






గోవిందరావుపేటపస్రా, ఆగస్టు 28పండుగ వాతావరణంలో ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ పస్రా--మేడారం ప్రధాన రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, డ్రైవింగ్ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ సూచనలతో, పస్రా సీఐ పీ. దయాకర్ పర్యవేక్షణలో పస్రా ఎస్సై ఎస్.కె. తాజుద్దీన్, తాడ్వాయి ఎస్సై కె. జగదీష్ గౌడ్, నర్లాపూర్/మేడారం ఎస్సై ఎ. కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు

### మద్యం తాగి వాహనం నడపొద్దు”

ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు కీలక సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలతో చెలగాటమని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల వాహనం నడిపే వ్యక్తితో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని పోలీసులు హెచ్చరించారు.యువత ముఖ్యంగా మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, జీవితాన్ని నాశనం చేసే అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. పండుగలను ఆనందంగా, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

### హెల్మెట్ తప్పనిసరి.. సీట్ బెల్ట్ మరువొద్దు

ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనంపై ప్రయాణించే వారు కూడా భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. కార్లు, ఇతర పెద్ద వాహనాలు నడిపే డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.వాహనదారులు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర వాహన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.“మీ రక్షణే మా బాధ్యత.. మీ సహకారమే మా బలం” అనే విధంగా ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.ప్రజల ప్రాణాల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యంపండుగల సమయంలో రోడ్లపై వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. వాహనదారులు అత్యుత్సాహానికి వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ఇతరుల ప్రాణాలను కూడా గౌరవిస్తూ ప్రయాణించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా



తగ్గించవచ్చని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం కుటుంబాన్ని విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని పోలీసులు అవగాహన కల్పించారు.యువతకు పోలీసుల పిలుపుమద్యం వద్దు.. డ్రగ్స్ వద్దు.. వేగం వద్దు.. ప్రాణాలపై నిర్లక్ష్యం వద్దు”అంటూ యువతకు పోలీసులు సందేశం ఇచ్చారు.పండుగ అనేది ఆనందం కోసం అని, ఆ ఆనందం మరొక కుటుంబానికి విషాదంగా మారకూడదని సూచించారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరేలా ప్రయాణించాలని పోలీసులు కోరారు.పస్రా--మేడారం ప్రధాన రహదారిపై చేపట్టిన ఈ ప్రత్యేక వాహన తనిఖీలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసుల నిఘా ఎంత కట్టుదిట్టంగా ఉందో స్పష్టం చేశాయి.“మద్యం సేవించి వాహనం నడపడం నేరశీ . మీ ప్రాణాలకు, ఎదుటివారి ప్రాణాలకు ప్రమాదం. పండుగను సంతోషంగా జరుపుకుందాం.. సురక్షితంగా ఇంటికి చేరుకుందాం.” ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పసరా ఎస్సై తాజుద్దీన్. మేడారం ఎస్సై కమలాకర్. తాడువా ఎస్సై జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి.

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 28 ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, వంటశాల, విద్యార్థులకు కల్పిస్తున్న



వసతులను పరిశీలించి బోధన, తరగతుల నిర్వహణ, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ విచారణలను పరిశీలించి ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో, నాబార్డ్, సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సహకారంతో నిర్వహిస్తున్న పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం, అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టులో భాగంగా కోలాం గిరిజన కుటుంబాలకు మామిడి, ఉసిరి, పనస, జామ, బొప్పాయి తదితర పండ్ల మొక్కలను ఉచితంగా అందజేశారు. ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబాలకు పౌష్టికాహారం, భవిష్యత్తులో అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామస్థులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించి పనులు వేగవంతం చేయాలని, గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి అనిత, తహసీల్దార్ సునీల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ, మండల విద్యాధికారి, ఎఫ్‌పిసి ఛైర్మన్ ఎంబడి కిషన్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, సర్పంచ్‌లు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిపల్లి గ్రామ పంచాయతీకి నూతన ద్వారం

అభివృద్ధికి మరో ముందడుగు వేసిన సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్

గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి



చిన్నంబావి ఆగస్టు 28:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా అమ్మాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి నూతన ద్వారం ఏర్పాటు చేసి నిలబెట్టారు. గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ భవనానికి నూతన ద్వారం ఏర్పాటు చేయడం ద్వారా గ్రామ పరిపాలనకు మరింత కొత్త రూపు తీసుకొచ్చామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన పాలన, సౌకర్యాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యం.. ప్రజా సంక్షేమమే ధ్యేయం అమ్మాయిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనానికి నూతన ద్వారం ఏర్పాటు కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కవితా ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరేపల్లి మాధవి మాధవరెడ్డి, గ్రామ అధ్యక్షులు మోహన్ రెడ్డి వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పీ సీ సీ సభ్యుడు చిట్టెం అభిజ యరెడ్డి కి రాఖీ కట్టిన ఎమ్మెల్యే “డాక్టర్ “చిట్టెం పర్ణికా రెడ్డి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 )రాఖీ పండగ సందర్భంగా నారా యణపేట శాసన సభ్యురాలు చి ట్టెం పర్ణి కా రెడ్డి హైదరాబాద్ లో ని నివాసంలో తమ్ముడు, పి సి సి సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డికి రాఖీ కట్టి అక్కతమ్ముడు, అని అనుబంధాన్ని ఎమ్మెల్యే పర్ణిక రె డ్డి మానవాళికి తెలియజేశారు.

# యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్




గోదావరిఖని, ఆగస్టు 28 : గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం తక్షణ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా. యాట ప్రసాద్ తెలిపారు. ఈనెల 31 నుంచి సెప్టెంబర్ 3 వరకు కళాశాల కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఐసెట్-26 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులతో పాటు అర్హత సాధించని, ప్రవేశ పరీక్షకు హాజరుకాని అభ్యర్థులు కూడా ఈ తక్షణ ప్రవేశాల ప్రక్రియలో పాల్గొనవచ్చని తెలిపారు. ప్రవేశాలకు హాజరయ్యే విద్యార్థులు సంబంధిత అసలు ధ్రువపత్రాలతో పాటు వాటి నకలు ప్రతులను తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9849300661, 9618180415, 7097096996 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# మంథని లో ఘనంగా నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం

కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అవధానుల పురుషోత్తం, కిషోర్ శర్మ



మంథని, 28 ఆగస్టు మంథని పట్టణంలోని అన్ని వాడల్లోని దేవాలయాల్లో శుక్రవారం నూతన యజ్ఞోపవిత్రధారణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తమ్మి చెరువుకట్ట వీధిలో గల శ్రీ హనుమాన్ దేవాలయం లో వేద పండితులు అవధానుల పురుషోత్తం శర్మ, కిషోర్ శర్మ లు హోమగుండం ఏర్పాటుచేసి వేదమంత్రాలతో బ్రాహ్మణులచే నూతన యజ్ఞోపవీతము వేయించారు. ఉపవీతాలు యజ్ఞోపవీతాలు దారం పోగులచే మూడు వరసలుగా చేసి బ్రహ్మముడితో చేయబడినది (జంధ్య ము) యజ్ఞోపవీతం. హిందువులు దారపు పోగులనే ధర్మం కోసం అన్ని కార్యక్రమాల్లోనూ ఉపయోగిస్తారు. స్త్రీలు వ్రత తోరణాలు, మంగళసూత్రం మొదలగు వాటికి దారపు పోగులను ఉపయోగించడం ఉదాత్త భాగంగా పరిగణిస్తారు. ఈ కార్యక్రమంలో రంగి రాజన్న, మహావాది పురుషోత్తం, మహావాది విజయ్ కుమార్, మహావాది అశోక్, శ్రీరంభట్ల అంబరీష్, శ్రీరంభట్ల నరహరి, నల్లగొండ శ్రీనివాస్, సువర్ణ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన శీలం కస్తూరి



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 28 హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన శీలం కస్తూరి రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వీరందరికీ రాఖి కట్టి మిఠాయిలు తినిపించుకొని కొద్దిసేపు మాట ముచ్చట వాకాబూ శ్రీమతి శీలం కస్తూరి, తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నారు రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.

# ముంబాయి వలస జీవుల కష్టలు ఇష్టను సారంగా బస్సు చార్జీల పెంపు స్పెషల్ రైళ్ల రద్దుతో ఇబ్బందులకు గురవుతున్న వలస జీవులు



ఇబ్రహీంపట్నం ఆగస్టు 23 జగిత్యాల్ జిల్లా నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జిల్లా కరీంనగర్ జిల్లా నిర్మల్ జిల్లాల ముంబాయి వలస జీవుల విలవిలా ఇష్టను సారంగా బస్ ఛార్జిల పెంపు స్పెషల్ రాళ్ళ రద్దుతో ఇంక ఇబ్బందులకు గురివుతున్నా వలసజీవులు ఎన్నో ఏళ్ల నుండి




రాజకీయ నాయకులకు అధికారులకు మొరపెట్టు కుంటున్నరు అయిన స్పందించని రాజకీయ నాయకులు ముంబాయి నుడి నాందేడ్ వరకు 17617నెంబర్ గల రైలు ప్రతిరోజు స్పెషల్ ఎక్స్ ప్రెస్ నడుస్తున్నది ఈ యొక్క రైలును నిజామాబాద్ వరకు పొడిగించాలని ముంబాయి వలసజీవులు కోరుకుంటున్నారు రాజకీయ నాయకులకు ఎలక్షన్ వస్తేనే ముంబాయి వలసజీవులు గుర్తుకు వస్తారని ఎలక్షన్ అయిపోయినంక ముంబాయి వలసజీవులను మరిచిపోతున్నారని అసలే పెరిగిన నిత్యవసరాల ధరలతో సతమతమవుతు చాలిచాలని జీతాలతో బతుకుతుంటే మధ్య మధ్యలో వచ్చే స్పెషల్ రైళ్ళ రద్దు కావడంతో బస్ చార్జీలు ఇష్టను సారంగా పెంచడంతో ముంబాయి వలసజీవుల బతుకులల్లో బండరాయి పడ్డట్లు అయ్యిందని ఇప్పటికైనా ఎంపీలు ఎమ్మెల్యే లు అధికారులు పట్టించుకోని స్పెషల్ రైళ్లను నిజామాబాదు వరకు తెప్పించి ముబాయి వలసజీవుల కష్టాలను తీర్చాలని మంగిలిపెల్లి నందయ్య నవీన్ గంగాధర్ లు మరియు వలసజీవులు కోరుతున్నారు

# రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కి రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్



సంగారెడ్డి జిల్లా ఆగస్టు 28సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయి కుమార్ హైదరాబాదులో వారి నివాసంలో రాఖీ



కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది రాఖీ పౌర్ణమి పవిత్ర సందర్భంగా అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకంగా నిలిచే ఈ రాఖీ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం ఐక్యత సంతోషాల నింపాలని కోరుకుంటూ రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మరియు సంగారెడ్డి మాజీ జడ్పిటిసి మనోహర్ గౌడ్ టేక్మాల్ మండల్ మాజీ పార్టీ అధ్యక్షుడు వీరప్ప బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, బీర్ల అనిత



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆగస్టు 28 రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత రాఖీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆడపడుచులు, మహిళలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కి రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత, అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ఆడపడుచులు చూపిన ప్రేమాభిమానాలకు బీర్ల అయిలయ్య కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత గారు అన్నదమ్ములకు స్వయంగా రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, అనుబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి పండుగ ప్రతి కుటుంబంలో సంతోషాలను నింపాలని, అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలి.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.
- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి.
- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 28 ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రతినిత్యం నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఆసుపత్రిలోని పనులను పరిశీలించి వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తరగతి గదులు, వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని



అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, రీ సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఎస్ ఐ ఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. భూముల రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, అటవీ భూములు, గ్రామాల హద్దుల నిర్ధారణ సమర్థవంతంగా చేపట్టాలని, రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ఎస్ఐఆర్, భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, భూముల రీ సర్వే నిర్వహణలో అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని, సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు.

## కరీంనగర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు: రక్తసంబంధానికి ప్రతీక రాఖీ





మానకొండూర్, ఆగస్టు28 గోపు మహిపాల్ రెడ్డి,రక్తసంబంధానికి, అనురాగానికి సజీవ ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర బంధానికి విలువనిచ్చే ఈ పండుగను ప్రజలు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ ఏడాది రాఖీ పౌర్ణమి రోజున శుక్రవారం చంద్రగ్రహణం ఉండడంతో, ప్రజలు పురోహితులు, పండితుల సూచనల ప్రకారం శుభ ముహూర్తాన్ని చూసుకుని రాఖీలు కట్టారు. తమ తోబుట్టువుల క్షేమాన్ని కాంక్షిస్తూ సోదరిమణులు అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు కానుకలు అందించి, ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని కరీంనగర్ నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాలు మహిళలు, ప్రయాణికులతో కిటకిటలాడాయి. తోబుట్టువుల ఇళ్లకు వెళ్లే మహిళలతో బస్సులు, రైళ్లు, ప్రధాన రహదారులు రద్దీగా మారాయి. పల్లెల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది.

## సీసీ కెమెరాలకు అడ్డంగా కటౌట్ !

### -చిన్నంబావిలో నిఘా వ్యవస్థకు ఆటంకం.. ప్రజల్లో ఆందోళన

చిన్నంబావి ఆగస్టు 28:చిన్నంబావి మండల కేంద్రంలో ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు కటౌట్ అడ్డుగా మారింది. మండల కేంద్రంలోని రెండు సీసీ కెమెరాల దృశ్య పరిధిని కటౌట్ పూర్తిగా అడ్డుకోవడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.వారం రోజుల క్రితం



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, కటౌట్లలో భాగంగా ఈ పరిస్థితి ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. కార్యక్రమం ముగిసినా కటౌట్ తొలగించకపోవడంతో సీసీ కెమెరాల నిఘాకు అంతరాయం కలుగుతోందని అంటున్నారు.ఒక్క సీసీ కెమెరా వంద మంది మనుషులతో సమానం అన్నంతగా నిఘా వ్యవస్థ ప్రాధాన్యం కలిగి ఉంది. చిన్నంబావి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలకు చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనల సమయంలో సీసీ కెమెరాలు భద్రతగా నిలుస్తున్నాయి. అయితే ప్రస్తుతం కెమెరాల ముందు కటౌట్ అడ్డుగా ఉండటంతో నిఘా వ్యవస్థ ప్రయోజనం ఏమేరకు ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కటౌట్ కారణంగా సీసీ కెమెరాల పరిధిలోని దృశ్యాలు కనిపించకపోతే.. ఏదైనా చోరీ లేదా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న కటౌట్‌ను తొలగించి, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## తుర్కపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి ఆగస్టు 28 ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్న పిలుపుమేరకు ఈరోజు యాదాద్రి భువనగిరి తుర్కపల్లి మండలం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ మీసాల ఉప్పలయ్య మాదిగ హాజరై యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి యాదగిరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా: కోట చరణ్ తేజ,ఉపాధ్యక్షులు : కోట లింగస్వామి, ప్రధానకార్యదర్శి: కోట పవన్ కుమార్,కోశాధికారి : గడ్డమీది విఘ్నేష్,కార్యదర్శి: గడ్డమీది వంశీ నీ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కోట ధనుష్,బండారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.'

## రక్షాబంధన్ వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి ఆగస్టు 28 ఈ సందర్భంగా తన నివాసంలో శుక్రవారం ఆయన ఇద్దరు సోదరీమణులు వజ్రేష్ యాదవ్‌కు రాఖీలు కట్టి, సోదరుడికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వజ్రేష్ యాదవ్ తన కుమార్తెతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను మరింత బలపరిచే ఇలాంటి పండుగలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని రక్షాబంధన్ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సోదరీమణులు రాఖీలు కట్టడం, కుటుంబ సభ్యులంతా కలిసి వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## చెట్లకు రాఖీ... ప్రకృతికి రక్షణ! లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృక్ష బంధన్

చెట్టుకు కట్టిన రాఖీ మన బాధ్యతకు.. ప్రకృతి మన భవిష్యత్తుకు గుర్తు : డా. శరణ్య యాదవ్



రామగిరి, 28 ఆగస్టు : రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. శరణ్య యాదవ్ మాట్లాడుతూ, రాఖీ అంటే కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయతకు గుర్తు మాత్రమే కాదని, మనకు ప్రాణవాయువును అందిస్తూ జీవనానికి ఆధారంగా నిలుస్తున్న ప్రకృతిని రక్షించాలనే బాధ్యతకు కూడా ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. చెట్లు మన జీవితానికి ఎంతో అవసరమైన ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా చెట్లకు రాఖీలు కట్టి, చెట్లు మనకు ప్రాణవాయువును అందిస్తున్నందుకు వాటిని కాపాడుతూ ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉంటామని పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. చెట్లను కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. పచ్చని వాతావరణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు.

## కార్మికులకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి బోధన్ ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలపై సీఐటీయూ ఆగ్రహం

చిన్నంబావిలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం



చిన్నంబావి, ఆగస్టు 28 ‾-:గ్రామపంచాయతీ కార్మికులు, కారోబార్లపై బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండించింది. ఎమ్మెల్యే వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) మండల అధ్యక్షుడు గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఆర్.ఎన్.రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడారు. ఈ నెల 24న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్మికుల వల్లనే గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని, వీళ్ల వల్లే గ్రామాలు చెడిపోతున్నాయని మాట్లాడటం దురదృష్టకరమన్నారు. 1981 నుంచే కారోబార్లు కేవలం రూ.100 నుంచి రూ.200 అతిస్వల్ప వేతనంతో గ్రామాల్లో రికార్డుల నిర్వహణ, పన్నుల వసూళ్లు, రెవెన్యూ సేవలు, ఇందిరమ్మ సర్వేలు, ఓటరు నమోదు వంటి కీలక బాధ్యతలను భుజాన వేసుకున్నారని గుర్తుచేశారు. రాత్రింబవళ్లు శ్రమిస్తూ పల్లెల ప్రగతికి పునాదిగా నిలిచే శ్రామికులను అవమానించడం ఒక ప్రజాప్రతినిధికి తగదని హితవు పలికారు.ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పకపోయినా, అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోయినా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వంపై పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు అత్తర్ పాషా, సీఐటీయూ నాయకులు మాషయ్య, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు లో విద్యుత్ అమరవీరులకు ఘన నివాళులు జోహార్లు అర్పించిన విప్లవ,వామపక్ష పార్టీల నేతలు




ఆలేరు ఆగస్టు ౽ 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా విప్లవ,వామపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు,అన్ని వర్గాల ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం లో నరహంతక చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో రామకృష్ణ, బాలస్వామి , విష్ణువర్ధన్ లు ముగ్గురు అమరులయ్యారని,విద్యుత్ పోరాటం,ముగ్గురు వీరులు అమరులవ్వడంతో నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కుప్పకూలిందని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్,సీపీఎం సీనియర్ జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్ లు అన్నారు.శుక్రవారం నాడు ఆలేరు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు విద్యుత్ అమరవీరుల ఫోటో లకు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు, నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనార్ధన్,వెంకటేష్,చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ,అదే విధంగా మరో సందర్భంలో అంగవాడీ కార్మికులను పర్మనెంట్ చేయాలని , సౌకర్యాలు మెరుగుపరచాలని,కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరాడిన అంగన్వాడీ లపై గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు నాయుడు మహిళా కార్మిక వ్యతిరేకి అని,విద్యుత్ చార్జీలను తగ్గించాలని పోరాడిన ప్రజలపై పోలీస్ కాల్పులు జరిపించిన నరహంతకుడు చంద్రబాబు నాయుడు అని తీవ్రంగా విమర్శించారు.నాడు చంద్రబాబు,నేడు బీ జే పీ మోడీ ప్రభుత్వం కేంద్రంలో విద్యుత్ సంస్కరణలను ముందుకు తెచ్చి, మోటార్లకు మీటర్లను బిగించే ప్రయత్నంలో ఉన్నదని,విత్తన బిల్లు,స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పేరుతో దేశ వ్యవసాయ రంగాన్ని,రైతాంగాన్ని బలహీనపర్చడం తో పాటు,దేశీయ ఉత్పత్తులనింటిని పాతరేసే దుర్మార్గమైన పాలన నేడు దేశంలో కొనసాగుతున్నదని అన్నారు. పూర్తిగా విదేశీ వస్తువులపై ననే ఆధారపడే విధంగా దేశ విద్రోహకర,బడా కార్పోరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తున్నదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన అనేక వాగ్దానాలను మూడేండ్లు గడిచినప్పటికి అమలుచేయలేక పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,సీపీఎం మండల నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్,అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,సీపీఎం మండల నాయకులు గణగాని మల్లేష్,ఖలీల్,ఎం.డీ. పతీన్, సీపీఐ మండల నాయకుడు గిరబోయిన స్వామి,ప్రజా సంఘాల నాయకులు కుర్రి సత్యనారాయణ,బుడిగె లక్ష్మయ్య, గుజ్జ పాండు, నమిలే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శానమోని బాలకృష్ణ యాదవ్-- శ్రీలతల వివాహ వేడుకలకు హాజరైన

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని అభిలాష రావు



చిన్నంబావి ఆగస్టు 28 :వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శానమోని బాలకృష్ణ ఆహ్వానం మేరకు శనమోని బాలకృష్ణ యాదవ్, శ్రీలతల వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగనేని అభిలాష్ రావు



పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ యాదవ్, శ్రీలతలకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన అభిలాష రావు వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, రాజకీయ ప్రముఖులు వివాహ వేడుకల్లో పాల్గొన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని అభిలాష రావు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో రంగినేని అభిలాష రావు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతన దంపతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి కుటుంబ సభ్యులను, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రాజకీయ నాయకులను, బంధుమిత్రులను, ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో ముచ్చటిస్తూ సరదాగ గడిపారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి రాఖీ కట్టిన గొంగిడి సునిత.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 28 బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మరియు జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత వారిద్దరినీ ఆత్మీయంగా పలకరించి ఆశీర్వదించారు. వారికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన మహిళా నేతలిద్దరినీ కేసీఆర్ దంపతులు చీర సారెతో సత్కరించి దీవించారు.

## రాఖీ పండుగ సందర్భంగా మక్తల్ సీఐకి రాఖీ కట్టిన ఎస్ఐ రేవతి

మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 రక్షా బంధన్ పండుగ సందర్భంగా మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయ వాతావరణం నెలకొంది. మక్తల్ ఎస్ఐ రేవతి, మక్తల్ సీఐకి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి ప్రతీక అని తెలిపారు. పోలీస్ కుటుంబ సభ్యుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం, ఆత్మీయత మరింత బలపడాలని ఆకాంక్షించారు.రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి....

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు అఖిల భారత ఐక్య రైతు సంఘం మెమోరాండం....



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 28(ంంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న విధానాలనువ్యతిరేకించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా రైతులు, శ్రామిక ప్రజలు ఎదుర్కొంటున్న వ్యవసాయ, ఆర్థిక, సామాజిక సమస్యల పరిష్కారానికి డిమాండ్ల చార్టర్‌తో కూడిన మెమోరాండాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌కు ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు బిరెల్లి లాజర్, గంట శ్రీను, అమర్లపూడి శరత్ మాట్లాడుతూ.. ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పీ, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకోవడం, రైతులపై నమోదైన కేసుల ఉపసంహరణ తదితర అంశాలపై ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయలేదని విమర్శించారు.ఢిల్లీ సరిహద్దుల్లో 385 రోజుల పాటు రైతులు రేయింబవళ్లు శాంతియుతంగా మహాపడావ్ ఉద్యమాన్ని నిర్వహించారని, ఈ పోరాటంలో 736 మంది రైతులు అమరులయ్యారని తెలిపారు. రైతుల త్యాగాల నేపథ్యంలో అన్ని పంటలకు సేకరణతో కూడిన చట్టబద్ధమైన సి 2౦50 శాతం ఎంఎస్పీ, గ్రామీణ రుణభారాన్ని తగ్గించేందుకు సమగ్ర రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలను అరికట్టడం, విద్యుత్ ప్రైవేటీకరణను నిరోధించడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఎస్ కె ఎం పోరాటం కొనసాగిస్తోందన్నారు.స్వాతంత్ర్యానంతరం జరిగిన అతిపెద్ద ప్రజా ఉద్యమాల్లో ఒకటైన రైతు పోరాటం విస్తృత ప్రజా మద్దతుతో సాగిందని, దాని ఫలితంగా 2021 నవంబర్ 19న మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. అనంతరం 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలతో డిసెంబర్ 11న రైతు ఉద్యమాన్ని విరమించినప్పటికీ, గత ఐదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కోసం సి 2౦50 శాతం ఫార్ములాకు చట్టబద్ధమైన హామీ కల్పిస్తామని 2014 బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయలేదని నాయకులు విమర్శించారు. సాగు ఖర్చులుపెరుగుతున్నప్పటికీ వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం లేదని, పేద, మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు సంపూర్ణ రుణమాఫీ కల్పించడం లేదని అన్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలకు భారీగా రుణాలు మాఫీ చేస్తున్నారని ఆరోపించారు.దేశంలో సంపద, ఆదాయ అసమానతలు మరింత పెరుగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. 2026 ఆక్స్ఫామ్ నివేదికను ఉటంకిస్తూ అత్యంత సంపన్నులైన ఒక శాతం మంది దేశ సంపదలో 40 శాతం కలిగి ఉండగా, పైస్థాయిలోని 10 శాతం మంది జాతీయ ఆదాయంలో 60 శాతం పొందుతున్నారని తెలిపారు. మరోవైపు దిగువన ఉన్న 50 శాతం మంది ప్రజలు జాతీయ ఆదాయంలో కేవలం 15 శాతంతో జీవనం సాగిస్తున్నారని అన్నారు.రైతులు, కార్మికులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతుల ప్రధానడిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, కోర్స వెంకటేష్, తాటి రాజు, సున్నం కృష్ణ, ఆదాం, నాగప్రసాద్, బొజ్జ విశ్వనాథం, సున్నం రాజారావు, నేకొండ అలివేలు, నారాయణ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ రైళ్లకు ఏసీ కోచ్‌లు!

ప్రతిపాదనలు పంపాలని రైల్వేబోర్డు నుంచి ఆదేశాలు

ప్రణాళికలు సిద్ధం చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే

**2027 ఏప్రిల్ వరకు అందుబాటులోకి వచ్చే అవకాశం**



హైదరాబాద్ సిటీ: హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలను కలుపుతున్న లోకల్ (ఎంఎంటీఎస్) రైళ్లలో ఏసీ కోచ్‌లు ఏర్పాటు చేసేందుకు రైల్వే శాఖ సన్నద్ధమైంది.ముంబై, చెన్నై, కోల్‌కతా నగరాల్లో ఇటీవల ప్రవేశపెట్టిన ఏసీ లోకల్ రైళ్ల మాదిరిగా, హైదరాబాద్ మహానగరంలో నడిచే ఎంఎంటీఎస్ రైళ్లకు ఏసీ కోచ్‌లను జత చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.రైల్వేబోర్డు నుంచి అందిన ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రణాళికలను రూపొందిస్తోంది. తొలిదశలో ఒక్కో ఎంఎంటీఎ?సకు 2 నుంచి 4వరకు ఏసీ కోచ్‌లను జతచేయడం, రెండోదశలో సంపూర్ణంగా కొత్త ఏసీ రైళ్లను నడపడం వంటి అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఏసీ కోచ్‌లకు డిమాండ్ పెరగడంతో మూడు (ఐసీఎఫ్, ఆర్‌సీఎఫ్, ఎంసీఎఫ్) రైల్వే కోచ్ ఫ్యాక్టరీల్లో వందల సంఖ్యలో లోకల్ రైళ్ల ఏసీ కోచ్‌ల తయారీకి రైల్వేబోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి..

2027 ఏప్రిల్‌కల్లా దేశంలోని వివిధ కోచ్ ఫ్యాక్టరీల నుంచి పెద్దసంఖ్యలో లోకల్ రైళ్లకు ఏసీ కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉందానగర్ నుంచి ఆర్సీపురం వరకు, లింగంపల్లి నుంచి హైదరాబాద్‌కు, కాచిగూడ నుంచి మేడ్చల్ వరకు, ఘట్‌కేసర్ నుంచి లింగంపల్లి వరకు సుమారు 70 ఎంఎంటీఎస్ రైళ్లు నడుస్తుండగా, ప్రతిరోజూ 60వేలమంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మరోవైపు, ఘట్‌కేసర్ నుంచి యాదాద్రివరకు ఎంఎంటీఎస్ రెండోదశ ప్రాజెక్టు విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.ఎంఎంటీఎస్ రైళ్లలో ఏసీ కోచ్‌ల సదుపాయం అందుబాటులోకి వస్తే ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్, కార్పొరేట్ ఉద్యోగులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని టెక్కీ నాగరాజు తెలిపారు. మరోవైపు ఎంఎంటీఎస్ సేవలను పటాన్‌చెరు మీదుగా సంగారెడ్డి వరకు విస్తరించాలనే బీజేపీ ఎంపీల డిమాండ్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకునే పక్షంలో మరిన్ని కొత్త(ఏసీ) ఎంఎంటీఎస్ రైళ్లను రైల్వేబోర్డు మంజూరు చేసే అవకాశం ఉందని రైల్వే ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

## వైఎస్ జగన్ చొరవతోనే సురక్షితంగా వచ్చిన మత్స్యకారులు

**జగన్ ఆదేశాలతో కేంద్ర హోం, రక్షణ, విదేశాంగ శాఖల మంత్రులకు లేఖలు రాశాం**

**వెన్నుపోటు పార్టీ పాలనలో మత్స్యకారులకు భద్రత లేకుండా పోయింది**

**వైఎస్సార్‌సీపీ నేత, ఎంపీ మద్దిల గురుమూర్తి**



తిరుపతి సముద్రంలో వేటకు వెళ్లి 24 రోజుల పాటు ప్రాణాపాయ స్థితిలో కొట్టుకుమిట్టాడిన కోనసీమ మత్స్యకారులు సురక్షితంగా తిరిగి రావడానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న చొరవ, కేంద్రంపై తీసుకొచి?చన ఒత్తిడే కారణమని వైఎస్సార్‌సీపీ నేత, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చెప్పారు. ఆయన గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 3న ఓడలరేవు నుంచి వేటకు వెళ్లిన మత్స్యకారులు గల్లంతైన విషయం తెలిసిన వెంటనే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో తాము కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్‌కు లేఖలు రాసి పరిస్థితి తీవ్రతను వివరించినట్లు తెలిపారు.శ్రీలంక, బంగ్లాదేశ్, మయ న్మార్ ఎంబసీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసినట్లు చెప్పారు. పార్టీ నేత వాసుపల్లి జానకిరామ్ కోస్ట్‌గార్డ్ హెడ్ క్వార్టర్స్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ గాలింపు చర్యలు ముమ్మరం చేయించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ వినతికి స్పందించిన కేంద్ర ప్రభుత్వ యంత్రాంగానికి, విదేశీ ఎంబసీలకు, కోస్ట్ గార్డ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఏపీలో మత్స్యకారుల భద్రతలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గురుమూర్తి మండిపడ్డారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళితే తిరిగి ప్రాణాలతో వస్తారో, రారో అన్న దుస్థితి నెలకొందని చెప్పారు.వైఎస్ జగన్ ప్రభుత్వం మత్స్యకారుల కోసం 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మించడంతో పాటు, వేట నిషేధ సమయంలో 'మత్స్యకార భరోసా' ఇచ్చి ఆదుకుందని తెలిపారు. వారికి డీప్ సీ ఫిషింగ్ బోట్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధంచేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం ఆ ఫైళ్లన్నీ అటకెక్కించిందన్నారు. పదే పదే ప్రమాదాలు జరుగుతున్నా 'సేఫ్టీ ఆడిట్' నిర్వహించలేదన్నారు. మహా రాష్ట్ర ప్రభుత్వం జాలర్లకు శాటిలైట్ ఫోన్లు ఇస్తుంటే, ఇక్కడ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు.బోట్లలోని ట్రాన్స్‌పాండర్లు, నావిగేషన్ పరికరాలు పనిచేయకపోయినా పట్టించుకునే నాథుడే లేడన్నారు. ప్రతి బోటుకు సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, శాటిలైట్ ఫోన్లు ఇవ్వాలని, ట్రాన్స్‌పాండర్లలో సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నావిగేషన్ పరికరాలు 24 గంటలూ పనిచేసేలా సోలార్ పవర్ బ్యాకప్ ఏర్పాటుచేసి, ప్రతి బోటుకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ, లైఫ్ జాకెట్లు, భద్రతా పరికరాలు అందించాలని కోరారు.

## ఉమ్మడి పాలమూరులో మొదలైన 'నారీ' సమరం..




మహబూబ్ నగర్ బ్యూరో: రాజకీయ యవనికపై మహిళా శక్తికి పట్టం కట్టేందుకు ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతుండగా, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదనలు ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేపాయి.స్థానిక సంస్థలకే పరిమితం కాకుండా, రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రత్యక్ష పోటీకి దిగేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి పలువురు మహిళా నేతలు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌తో మమేకమవుతూ, సేవా కార్యక్రమాలు, గడప గడప పర్యటనలతో క్షేత్రస్థాయిలో పట్టు సాధించేందుకు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో నాయకీమణుల హడావుడి ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ స్థానాలు మహిళలకు రిజర్వ్ అయినా లేదా పార్టీ అధిష్ఠానాలు మహిళా కోటా కింద ప్రాధాన్యం ఇచ్చినా సిద్ధంగా ఉండేలా తమ సతీమణులు, కుమార్తెలను క్రియాశీల రాజకీయాల్లోకి తెస్తున్నారు. జోగులాంబ గద్వాలలో త్రిముఖ పోటీ దిశగా మహిళా నేతలు పావులు కదుపుతున్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకందారుల సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ముమ్మర ప్రచారం సాగిస్తుండగా, ఎంపీ డీకే అరుణ కుమార్తె సైతం పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి జ్యోతి నియోజకవర్గ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) సతీమణి నియోజకవర్గంలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుమార్తె కూడా కార్యకర్తల ఇళ్లను సందర్శిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు.మక్తల్ నియోజకవర్గంలో మహిళా రిజర్వేషన్ వర్తిస్తే ఇక్కడ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సతీమణి సుచరిత పోటీకి సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తల్లి, ఆయన సతీమణి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కాగా, అచ్చంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సతీమణి అమర వేణి ఇప్పటికే నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేస్తున్నారు. వనపర్తి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి పోటీ పడేందుకు అడుగులు వేస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లోనూ ఆశావహుల సంఖ్య పెరుగుతుండటంతో రానున్న ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో మహిళా ప్రాతినిధ్యం సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాఖీ పౌర్ణమి వేల రాజకీయాలపై ఆసక్తి ఉన్న అక్కలు... చెల్లెళ్ళు మరింత ఉత్సాహంగా రాజకీయ అడుగులు వేసే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

# పండుగ సీజన్‌లో చక్కెర ధర పైపైకి..
# క్విక్ కామర్స్ యాప్‌లలో చక్కెర కొనుగోలుపై పరిమితులు!



న్యూఢిల్లీ, : విపరీతంగా పెరుగుతున్న చక్కెర ధరలు రానున్న పండుగ సీజన్‌లో ప్రజలకు తీపిని దూరం చేయనున్నాయి. పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు స్వీట్లు, ఇతర సాంప్రదాయ వంటకాల కోసం చక్కెరను నిల్వ చేసుకుంటుండంతో దాని డిమాండ్ పెరగనున్నది.అయితే ఒకవైపు చక్కెర కోసం అధిక ధరను చెల్లిస్తున్న వినియోగదారులు మరోవైపు ఫాస్ట్-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, ఆఫ్‌లైన్ రిటైలర్లు చక్కెర కొనుగోళ్లపై పరిమితులు విధించడంతో కొరతను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతున్నది.జెప్టో, బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లు కొన్ని చక్కెర ఉత్పత్తులపై పరిమాణ పరిమితులను విధించినట్టు తెలుస్తున్నది. ఉత్పత్తులు, ప్లాట్‌ఫారాలను బట్టి ఈ పరిమితులు మారుతున్నాయి. చక్కెర వినియోగం పెరుగుతుందని భావిస్తున్న తరుణంలోనే దాని ధరలు భారీగా పెరిగి వినియోగదారులు, చిల్లర వ్యాపారులపై ఒత్తిడిని పెంచుతుండటంతో ఈ పరిమితులు విధించినట్టు తెలుస్తున్నది. కొనుగోలుపై ఉన్న ఆంక్షలు భౌతిక రిటైల్ రంగానికి కూడా విస్తరించాయి. డిమార్ట్, రిలయన్స్ వంటి పెద్ద ఆఫ్‌లైన్ రిటైల్ చైన్‌లకు చెందిన కొన్ని స్టోర్లలో ఒక్కో కస్టమర్‌కు చక్కెర కొనుగోళ్లను సుమారు 2-3 కిలోలకు పరిమితం చేశాయి.

### ప్రభుత్వ చర్యలు

చక్కెర ధరల పెరుగుదల నేపథ్యంలో సరఫరాను మెరుగుపరచడానికి, నిల్వలను అక్రమంగా దాచి ఉంచడాన్ని నివారించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దిగుమతి చేసుకున్న ముడి చక్కెరను శుద్ధి చేసిన చక్కెరగా మార్చి, దేశీయ మార్కెట్లో విక్రయించడానికి దిగుమతిదారులకు మరింత సమయం ఇస్తూ ప్రభుత్వం ముడి చక్కెరపై సుంకం లేని దిగుమతులకు సంబంధించిన నిబంధనలను సవరించింది. ఈనెల 20న జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు టారిఫ్-రేట్-కోటా కింద 10 లక్షల టన్నుల ముడి చక్కెరను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. ధరలపై ఒత్తిడి ఉన్న తరుణంలో దేశీయ మార్కెట్లోకి అదనపు చక్కెరను తీసుకురావడమే సుంకం లేని దిగుమతి వెసులుబాటు లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

### 36,000 కోట్ల చక్కెర కుంభకోణం: విపక్షాలు

పండుగ సీజన్‌లో చక్కెర ధరలు పెరుగడం వల్ల నిల్వదారులు, బ్లాక్‌మార్కెటర్లకు లబ్ధి చేకూర్చేలా రూ.36,000 కోట్ల చక్కెర కుంభకోణానికి మోదీ ప్రభుత్వం సహకరించిందని విపక్షాలు గురువారం ఆరోపించాయి. చక్కెర కొరత గురించి ఏప్రిల్ నెలలోనే ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండిపోవడం వల్లే చక్కెర ధరలు కిలోరూ రూ.40 నుంచి రూ.75కు పెరిగాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఆగస్టు, నవంబర్ మధ్య దేశంలో సుమారు 1.20 కోట్ల టన్నుల చక్కెర వినియోగం ఉంటుందని అంచనా అని, ఈ పరిస్థితుల్లో ప్రజలు కిలోకు కనీసం అదనంగా రూ.30 చెల్లించాల్సి వస్తుందని విపక్షాలు పేర్కొన్నాయి.

# రైతుల్లో గుబులు
# సెప్టెంబర్‌లోనూ వర్షాలు అనుమానమే..




దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల కదలికలు అత్యంత విచిత్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నాయి. ఆగస్ట్ నెలలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినప్పటికీ, దేశం మొత్తం మీద చూస్తే పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. ఒడిశా, ఢిల్లీ తదితర ప్రాంతాల్లో వర్షాలు ముంచెత్తుతుండగా, దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో వర్షపాతంలో తీవ్ర లోటు నెలకొనడం సర్వత్రా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

### 13 శాతం వర్షపాతం లోటుతో..

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం ఈ సీజన్‌లో నైరుతి రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడ్డాయి. జూన్ 1 నుంచి ఆగస్ట్ 16 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే సాధారణం కంటే ఏకంగా 13 శాతం లోటు నమోదైంది. ఆగస్ట్ నెలలో వర్షాలు ఊపందుకున్నట్లు కనిపించినప్పటికీ, ఆరంభంలో ఏర్పడిన భారీ లోటును భర్తీ చేయడంలో రుతుపవనాలు ఇంకా వెనుకబడే ఉన్నాయి.

### ఒడిశా, ఢిల్లీలలో కుండపోత..

దేశవ్యాప్తంగా వర్షపాత పంపిణీ తీవ్ర అసమానతలతో కూడి ఉంది. ఒడిశా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాలలో వర్షాలు రికార్డు స్థాయిలో కురిశాయి. ఒడిశాలో దీర్ఘకాలిక సగటు కంటే ఏకంగా 27 శాతం అధిక వర్షపాతం నమోదైంది. అలాగే ఈశాన్య భారత ప్రాంతాల్లోనూ వర్షాలు సంతృప్తికరంగా పడ్డాయి. అయితే ఈ వర్షాలు కొన్ని నిర్దిష్ట ప్రాంతాలకే పరిమితం కావడంతో ఇతర రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

### ఖరీఫ్ పంటల దిగుబడిపై ప్రభావం

ఈ వర్షపాత లోటు దేశ వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌కు పెను సవాలుగా మారుతోంది. వరి, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పప్పుధాన్యాల వంటి ప్రధాన పంటలు వర్షాలపైనే ఎక్కువగా ఆధారపడతాయి. సమృద్ధిగా వర్షాలు పడిన ప్రాంతాల్లో పంటలకు మేలు జరుగుతున్నప్పటికీ, వర్షాలు లేని ప్రాంతాలలో సాగునీటి కొరత పెరిగి దిగుబడులు భారీగా పడిపోయే ముప్పు పొంచి ఉంది.

### జూన్‌లో దెబ్బతీసిన రుతుపవనాలు..

ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ (ానిఎఎవ్ ఔమఫ్ష్టవతీ) అంచనాల ప్రకారం ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే తక్కువగానే నమోదవుతున్నాయి. జూన్ నెలలో వర్షపాతం దారుణంగా పడిపోయి, సాధారణ సగటులో కేవలం 65 శాతమే నమోదైంది. జూలై నెలలో రుతుపవనాలు పుంజుకున్నప్పటికీ, రెండో వారంలో వచ్చిన వర్షాలకు బ్రేక్ పడింది. నెల చివరి నాటికి కాస్త కోలుకున్నా, జూన్-జూలై మొత్తం మీద 13 శాతం లోటు తప్పలేదు.

### సెప్టెంబర్‌లోనూ వర్షాభావం

సెప్టెంబర్ నెలపై వాతావరణ నిపుణులు చేస్తున్న హెచ్చరికలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో 'ఎల్-నినో' పరిస్థితులు వేగంగా బలపడుతున్నాయి. ఈ ఎల్-నినో ప్రభావం వల్ల ఆగస్ట్ ముగిసే సమయానికి 16 శాతం, సెప్టెంబర్ నెలలో సాధారణం కంటే సుమారు 20 శాతం వరకు వర్షపాత లోటు ఏర్పడే అవకాశం ఉందని స్కైమెట్ అంచనా వేసింది. ఈ పరిణామం యావత్ దేశాన్ని కరువు దిశగా నెట్టే ప్రమాదం ఉంది.

### రబీ సీజన్ భవితవ్యంపై నీలినీడలు

వర్షాకాలం చివరి దశలో కూడా సమృద్ధిగా వర్షాలు కురవకపోతే భూగర్భ జలాలు, జలాశయాల నీటి నిల్వలు అడుగంటిపోతాయి. ఖరీఫ్ సీజన్‌కు జరిగే నష్టంతో పాటు, రాబోయే రబీ పంటల సాగుకు అవసరమైన నీటి వనరులు సమకూరడం కష్టతరంగా మారుతుంది. సెప్టెంబర్‌లో వాతావరణం ఎలా మారుతుందనే దానిపైనే దేశ ఆహార భద్రత, వ్యవసాయ రంగ భవిష్యత్తు ఆధారపడి ఉన్నాయి.

# నేపాల్ కన్నీరు.. భారత్ చేయూత!

శిథిలాల మధ్య నుంచి వినిపించే ఒక చిన్నారి ఏడుపు ముందు ప్రపంచంలోని సరిహద్దులన్నీ చెరిగిపోతాయి. పాస్‌పోర్టులు, జాతీయతలు, రాజకీయాలు, ఆర్థిక లెక్కలు అన్నీ పక్కకు తప్పుకుంటాయి.మిగిలేది ఒక్కటే.. ప్రాణం. నేపాల్ ఇప్పుడు అలాంటి విషాదం మధ్య నిలిచింది.భోటేకోశీ నది ఉగ్రరూపం సృష్టించిన విధ్వంసం నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతాలను కుదిపేసింది. మృతుల సంఖ్య పెరుగుతుండగా, గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. వారిలో భారతీయులు కూడా ఉన్నారనే సమాచారం కుటుంబాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కైలాస్ మానస సరోవర్ యాత్రికుల కోసం అనేక కుటుం బాలు ఎదురుచూస్తున్నాయి.

### భారత్‌ని కదిలించిన నేపాల్ విషాదం..

ఒక ఇంటి దీపం ఆరిపోతే ఆ చీకటి ఆ కుటుంబానిదే. వం దల కుటుంబాలు ఎదురుచూపుల్లో మునిగితే అది ఒక దేశం విషాదం. ఆ విషాదం సరిహద్దు దాటి మరో దేశం గుండెను తాకినప్పుడే మానవత్వానికి అసలు అర్థం తెలుస్తుంది. నేపాల్ విషాదం భారత్‌ను అలా కదిలించింది. ప్రధాని నరేంద్ర మోడీ నేపాల్ నాయకత్వంతో మాట్లాడి ప్రాణనష్టంపై సంతాపం తెలిపారు.. కష్టకాలంలో నేపాల్ ప్రజలకు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సాధ్యమైన అన్ని మానవతా, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సహా యక సామగ్రి, మందులతో భారత బృందాలు, విమానాలు సహాయ చర్యలకు సిద్ధమయ్యాయి.

### విపత్తుల్లో సాయపడటమే నిజమైన శక్తి!

మాటతో ఆగిపోవడం రాజకీయ ప్రకటన కావచ్చు. మాట కార్యాచరణగా మారినప్పుడే దానికి విలువ ఉంటుంది. ఆప దలో ఉన్నవారికి అవసరమైన సహాయం అందించడమే నిజమైన శక్తి ప్రదర్శన. ఇది భారత్‌కు కొత్త దారి కాదు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని తలుపులు మూసుకునేలా చేసిన రోజులు గుర్తున్నాయి.. వైద్య సామగ్రి కోసం దేశాలు ఎదురుచూశాయి. టీకా కోసం ప్రపంచం ఆశగా చూసింది. ప్రతి దేశం ముందుగా తన ప్రజలను కాపాడుకోవాల్సిన పరిస్థితి. ఆ సమయంలో భారత్ 'వాక్సిన్ మైత్రీ' ద్వారా అనేక దేశాలకు టీకాలు అందించింది. భారత ప్రభుత్వ గణాంకాల ప్రకారం 99 దేశాలు, రెండు ఐక్యరాజ్యసమితి సంస్థలకు టీకా సరఫరా జరిగింది. అది కేవలం టీకా పంపిణీ కాదు. మహమ్మారికి సరిహద్దులు లేవని ప్రపంచానికి ఇచ్చిన మానవతా సందేశం.





### అక్కడ ఉన్నది మనిషి.. బాధలు మాత్రమే!

2015లో నేపాల్ భూకంపంతో కుదేలైనప్పుడు 'ఆపరేషన్ మైత్రీ' ద్వారా భారత్ రక్షణ, వైద్య, సహాయక బృందాలను పంపింది. శిథిలాల మధ్య ప్రాణాల కోసం వెతి కింది. బాధితులకు వైద్యం అందించింది. పునరావాస చర్యల్లోనూ సహకరించింది. 2023లో టర్కీ, సిరియాలను భూకంపం కుదిపేసినప్పుడు 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత బృందాలు రంగంలోకి దిగాయి. అక్కడ భారత్‌కు ఎన్నికలు లేవు. రాజకీయ లాభాలు లేవు. అయినా వెళ్లింది. ఎందుకంటే అక్కడ మనిషి ఉన్నాడు.

### విషాదంలో కనిపించాల్సింది సమిష్టి హృదయమే!

ఇదే 'వసుధైవ కుటుంబకం'కు అసలు అర్థం. ధర్మం అంటే కేవలం ఆచారం కాదు. ఆపదలో ఉన్నవాడికి చేయి అందిం చడం, ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడం, ప్రాణా పాయంలో ఉన్నవాడిని రక్షించడం కూడా ధర్మమే. అయితే ఈ ఘనతను ఒక్క నరేంద్ర మోడీకే ఆపాదించడం సరైంది కాదు. నాయకత్వం దిశ చూపుతుంది. ఆ దిశను సేవగా మార్చే ది సైనికుడు, వైమానిక సిబ్బంది, రక్షణ బృందాలు, వైద్యులు, అధికారులు. నేపాల్ విషాదంలో కనిపించేది ఒక వ్యక్తి మాత్రమే కాదు.. భారతదేశం అనే సమిష్టి హృదయం.

### దౌత్యానికి కొత్త అర్థం..

విపత్తు సమయంలో సహాయం పంపడం మాత్రమే సరిపోదు. హిమాలయ ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు, భూకంపాల ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి విపత్తు నిర్వహణ వ్యవస్థలు నిర్మించాలి. సమాచార మార్పిడి, ఉపగ్రహ హెచ్చరికలు, రక్షణ శిక్షణ, వైద్య సహకారాన్ని మరింత విస్తరించాలి. పొరుగుదేశం కష్టంలో ఉన్నప్పుడు ముందుగా స్పందించే దేశంగా భారత్ నిలవడం దౌత్యానికి కూడా కొత్త అర్థం ఇస్తుంది. మానవతా సహాయం రాజకీయ ప్రయోజనాల కోసం కాదు, ప్రజల ప్రాణాల కోసం అనే సందేశం నిరంతరం బలంగా వినిపించాలి. ఇది ప్రభుత్వాల మధ్య బంధాన్ని మాత్రమే కాదు, సరిహద్దులకు అతీతంగా ప్రజల మధ్య విశ్వాసాన్ని, స్నేహాన్ని, భవిష్యత్తు సహకారానికి బలమైన పునాదులను నిర్మిస్తుంది. అది అత్యవసరం కూడా.

### దక్షిణాసియాకు తీవ్ర హెచ్చరిక!

ప్రకృతి విపత్తులు ఇకపై అరుదైన ఘటనలు కావు. వాతావరణ మార్పులు, హిమాలయ ప్రాంతాల్లో పెరుగుతున్న ప్రమాదాలు, ఆకస్మిక వరదలు.. ఇవన్నీ దక్షిణాసియా దేశాలకు హెచ్చరికలు.. కాబట్టి ఈరోజు నేపాల్‌కు సహాయం చేయడం ఎంత అవసరమో, రేపటి విపత్తును ముందుగానే గుర్తించే వ్యవస్థలను భారత్-నేపాల్ కలిసి నిర్మించడం కూడా అంతే అవసరం. గల్లంతైన ప్రతి భారతీయుడి ఆచూకీ కోసం ప్రయత్నం ఆగకూడదు. ప్రతి కుటుంబానికి సమా చారం చేరాలి. నేపాల్ పునరుద్ధరణలోనూ అవసరమైనంతకాలం భారత్ అండగా నిలవాలి.

### నేపాల్ కన్నీటిని తుడిచేది అదే..

దేశం గొప్పదనాన్ని అణ్వాయుధాలతో కొలవవచ్చు. ఆర్థిక శక్తితో కొలవవచ్చు. ప్రపంచ రాజకీయాల్లో ప్రభా వంతో కొలవవచ్చు. కానీ మరో కొలమానం ఉంది. ఆపదలో ఉన్న పొరుగువాడి కోసం ఆ దేశం ఎంత వేగంగా తలుపు తెరిచింది? ఆ కొలమానంలో భారతదేశం తన ప్రత్యేకతను చూపించాలి. నేపాల్ కన్నీటిలో కనిపించాల్సింది కేవలం సహాయక విమానం కాదు. "నువ్వు ఒంటరివాడివి కాదు" అని చెప్పే భారతీయ హృదయం. కొవిడ్‌లో టీకా మైత్రీ.. నేపాల్‌లో ఆపరేషన్ మైత్రీ.. టర్కీ - సిరియాలో ఆపరేషన్ దోస్త్.. ఇప్పుడు నేపాల్ వరదల్లో మానవతా చేయూత.. సందర్భాలు మారినా భావం ఒక్కటే.. ఆపదలో ఉన్న మనిషిని ఒంటరిగా వదలకూడదు. అదే మానవత్వం. అదే భారతీయత. అదే ధర్మం.

# ప్రభాస్ సినిమాల్లో స్పిరిట్ లెక్క వేరంతే..!




రెబల్ స్టార్ ప్రభాస్ లైన్ లో ఉన్న సినిమాలు ఫ్యాన్స్ కి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. నెక్స్ట్ సంక్రాంతికి రాజా సాబ్ సినిమాతో రాబోతున్న ప్రభాస్ అదే ఏడాది ఫౌజీ సినిమాతో కూడా సర్ ప్రైజ్ చేయనున్నాడు. హను రాఘవపూడి ఫౌజీ సినిమాను మరో అద్భుతమైన కథతో వస్తున్నారని తెలుస్తుంది. సినిమాలో ఇమాన్వి హీరోయిన్ గా నటిస్తుండగా ప్రభాస్, ఇమాన్వి లవ్ స్టోరీ ఆడియన్స్ కి ట్రీట్ టు వాచ్ అనేలా ఉంటుందట. అంతేకాదు సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా వార్ సీక్వెన్స్ ని తలపించేలా నెక్స్ట్ లెవెల్ ఉంటాయని టాక్. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ప్రభాస్.. ఐతే ఈ సినిమా తర్వాత సందీప్ వంగాతో స్పిరిట్ చేస్తున్నాడు ప్రభాస్. ఈ సినిమాను కూడా సందీప్ తన మార్క్ యాక్షన్ ఎంటర్టైనర్ విత్ ఫుల్ ఆఫ్ ఎమోషన్ యాంగిల్ లో ప్లాన్ చేస్తున్నాడు. సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటిస్తున్నాడు. ఐతే ప్రభాస్ క్యూలో ఉన్న అన్ని సినిమాల్లో రెబల్ ఫ్యాన్స్ కి సూపర్ ఎగ్జైటెడ్ గా అనిపించే సినిమా ఏదైనా ఉంది అంటే అది సందీప్ వంగా చేస్తున్న స్పిరిట్ మాత్రమే. ఎందుకంటే సందీప్ వంగ సినిమాల మీద ఉన్న కాన్ఫిడెన్స్ అలాంటిది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ ఈ సినిమాలతో సందీప్ వంగ అంటే ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు. విజయ్ దేవరకొండ ని అర్జున్ రెడ్డిగా చూపించినప్పుడే డైరెక్టర్ సత్తా ఏంటో ప్రూవ్ అయ్యింది. ఇక యానిమల్ తో బాలీవుడ్ ని సైతం షేక్ ఆడించాడు సందీప్. అలాంటి డైరెక్టర్ కి బాహుబలి ప్రభాస్ దొరకడం అంటే అది సామాన్యమైన విషయం కాదు. అందుకే సందీప్ వంగ స్పిరిట్ లో ప్రభాస్ ఎలా ఉంటాడు.. ఎలాంటి విధ్వంసం సృష్టిస్తాడు అన్న దాని మీద దృష్టి పెట్టారు. రాజా సాబ్, ఫౌజీ నెక్స్ట్ ఇయర్ ఫ్యాన్స్ కి ట్రీట్.. ప్రభాస్ సందీప్ వంగ ఆల్రెడీ తమ డ్యూటీ ఎక్కేశారు. ఈమధ్యనే సెట్స్ మీదకు వెళ్లిన స్పిరిట్ నుంచి ఒక లీక్ వీడియో కూడా వైరల్ అయ్యింది. సినిమాను ఎట్టి పరిస్థితుల్లో 2027 రిలీజ్ చేసేలా సందీప్ ప్లానింగ్ ఉందట. సో రాజా సాబ్, ఫౌజీ నెక్స్ట్ ఇయర్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తే 2027 లో రెబల్ ఫ్యాన్స్ కి స్పిరిట్ హంగామా ఉండబోతుంది. అసలే స్పిరిట్ సౌండ్ అనౌన్స్ మెంట్ తో ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అనే ట్యాగ్ వేశాడు. మరి ఆ ట్యాగ్ కి న్యాయం చేసేలా సినిమా ఉంటే మాత్రం రికార్డుల లెక్క నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. ఇవే కాదు సలార్ 2, కల్కి 2 సినిమాలు కూడా ప్రభాస్ పూర్తి చేయాల్సి ఉంది. ఈ సినిమాలు పూర్తి చేసిన తర్వాతే ప్రభాస్ కొత్త సినిమా సైన్ చేసే ఛాన్స్ లు ఉన్నాయి.




# సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!







టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. జీక్యూ పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు “ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది” అంటూ కామెంట్లు పెడుతున్నారు. కెరీర్ పరంగా చూస్తే... తాజాగా ఆమె ‘బంగారం’ అనే సినిమాలో నటిస్తోంది. ఇది ఆమె కామ్‌బ్యాక్ మూవీగా ట్రీట్ అవుతోంది. అంతేకాదు, ఓ ఇంటర్నేషనల్ వెబ్ సిరీస్ అయిన ‘రక్త బ్రహ్మాండ’లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ఇటీవల మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడిన సామ్ కొంతకాలం విరామం తీసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టింది. తన ఫిట్‌నెస్ ప్రయాణంలో భాగంగా వ్యాయామం, ధ్యానం, వైద్య చికిత్సలను పక్కాగా అనుసరిస్తూ, ఇప్పుడు మళ్లీ షూటింగ్‌కి సిద్ధమవుతోంది. “ఆరోగ్యం కోల్పోయినప్పుడే మన అసలు బలాన్ని గుర్తించగలం” అంటూ గతంలో చెప్పిన సామ్ ఇప్పుడు మళ్లీ తన పని పట్ల కమిట్‌మెంట్ చూపిస్తూ, అన్ని ఫ్రంట్‌లలో ముందుకు వెళ్తోంది. ఈ తాజా లుక్‌ద్వారా ఆమె ఇప్పటికీ ఫ్యాషన్ ఐకాన్‌గా నిలిచినట్లు మరోసారి ప్రూవ్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫొటోలు ఇప్పటికే లక్షల్లో లైక్స్ సంపాదించాయి. కామెంట్లలో అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్, గ్రేస్‌పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

# రూటు మార్చిన మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా....





తమన్నా భాటియా. ముందు చిన్న హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మిల్కీ బ్యూటీ చాలా తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోలందరి సరసన జత కట్టి స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగారు. అయితే గత కొన్నాళ్లుగా తమన్నా బాలీవుడ్ లో బాగా బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ బిగ్ బడ్జెట్ సినిమాల్లో ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ అలరిస్తున్నారు తమన్నా. బాలీవుడ్ బయోపిక్ లో తమన్నా గత కొన్నాళు ్లగా తమన్నాను ఎక్కువగా ఐటెం సాంగ్స్ లోనే ఆడియన్స్ చూస్తూ వచ్చారు. అలాంటి తమన్నా ఇప్పుడు తన రూట్ ను మార్చి ఓ బాలీవుడ్ బయోపిక్ లో కీలక పాత్ర చేస్తున్నారు. లెజండరీ డైరెక్టర్ వి. శాంతారామ్ జీవిత చరిత్ర ఆధారంగా బాలీవుడ్ లో ఓ సినిమా తెరకెక్కుతుండగా అందులో శాంతారామ్ రెండో భార్య, ఒకప్పటి నటి అయిన జయశ్రీ గడ్కర్ పాత్రలో తమన్నా కనిపించనున్నారు. వింటేజ్ వైబ్ ను తీసుకొచ్చిన మిల్కీ బ్యూటీ రీసెంట్ గా మేకర్స్ ఆ సినిమా నుంచి తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా, అందులో తమన్నా వింటేజ్ సెటప్ లో చీర కట్టులో ఎంతో అందంగా మెరిశారు. ఇంకా చెప్పాలంటే తమన్నా ఆ పోస్టర్ లో ఒక వింటేజ్ నటి యొక్క వైబ్ ను తీసుకొచ్చారు. కెరీర్లో ఇప్పటివరకు ఎక్కువగా గ్లామరస్ రోల్స్ చేసిన తమన్నా రీసెంట్ గా ఎక్కువగా ఐటెం సాంగ్స్ చేస్తూ వచ్చి, ఇప్పుడు సడెన్ గా ఓ బయోపిక్ లో కీలక పాత్ర కు ఎంపికవడం విశేషమనే చెప్పాలి. మరి రెగ్యులర్ గా తమన్నాను గ్లామరస్ లుక్స్ లో చూడటం అలవాటు చేసుకున్న ఆడియన్స్ ను తమన్నా ఈ సినిమాతో ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి. అయితే నటిగా తమన్నా ఇప్పటివరకు ఎప్పుడూ ఫెయిలైంది లేదు. తన వద్దకు వచ్చిన పాత్రకు 100% న్యాయం చేసే తమన్నా మరి ఈ బయోపిక్ తో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి. అభిజీత్ శిరీష్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.



# భాగ్యం ఇదేం మాస్ రాంపేజ్ బాబోయ్..!



టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తె చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

# వారణాసి: కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే..



టాలీవుడ్ లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయనతో సినిమా అంటే గ్లోబల్ ఇమేజ్ గ్యారెంటీ. కానీ ఆ క్రేజ్ వెనుక హీరోలు పడే కష్టం అంతా ఇంతా కాదు. అవుట్ పుట్ కోసం నటీనటులను పిండేస్తారని, పర్ఫెక్షన్ కోసం చుక్కలు చూపిస్తారని రాజమౌళికి ఇండస్ట్రీలో ఒక పేరుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ వంటి హీరోలు కూడా జక్కన్న పెట్టే పని గురించి సరదాగా భయపడుతూనే చెప్పారు. ఇప్పుడు ఆ వంతు సూపర్ స్టార్ మహేష్ బాబుకి వచ్చింది. వారణాసి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం వస్తున్న వార్తలు చూస్తుంటే మహేష్ బాబు వారణాసి సినిమా కోసం తన కెరీర్ లోనే ఎప్పుడూ పడనంత కష్టపడుతున్నట్లు అర్థమవుతోంది. దానికి కారణం సినిమాలో ఉన్న పాత్రలే. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ఈ సినిమాలో మహేష్ బాబు ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. రాముడు, రుద్ర పాత్రలతో పాటు మరో మూడు గెటప్స్ కూడా ఉన్నాయని ఇన్ సైడ్ టాక్. అసలు ఇన్నేళ్ల కెరీర్ లో మహేష్ బాబు ఎప్పుడూ ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 5 పాత్రలు అంటే మాటలు కాదు. ఒక్కో పాత్రకు ఒక్కో బాడీ లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ చూపించాలి. ఒక్క పాత్ర ఉంటేనే వంద టేకులు తీసుకునే రాజమౌళి, ఇప్పుడు 5 పాత్రలంటే మహేష్ ను ఇంకెంత కష్టపెడతారో అని ఫ్యాన్స్ సరదాగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఈ 5 గెటప్స్ కోసం మహేష్ ఫిజికల్ గా కూడా చాలా మారాల్సి వస్తోంది. ఇప్పటికే రుద్ర లుక్ కోసం జుట్టు పెంచి, కండలు పెంచి కొత్తగా తయారయ్యారు. రాముడి ఎపిసోడ్ షూటింగ్ కూడా పూర్తయ్యిందని అంటున్నారు. మిగిలిన పాత్రల కోసం ఇంకెన్ని మేకోవర్లు చేయాలో, ఇంకెంత కసరత్తు చేయాలో ఆ జక్కన్నకే తెలియాలి. మహేష్ బాబుకి ఇది నిజంగా ఒక బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనే చెప్పాలి. అయితే ఆ మాత్రం కష్టం లేకపోతే కిక్ ఉండదు కదా. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ ఇది. ప్రపంచం మొత్తం ఈ సినిమా వైపు చూస్తోంది. అందుకే రాజమౌళి ఎక్కడా రాజీ పడటం లేదు, మహేష్ కూడా దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఐదు గెటప్స్ లో వేరియేషన్స్ చూపించడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. ఏదేమైనా జక్కన్న చేతిలో పడ్డాక ఎంతటి స్టార్ హీరో అయినా కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే. ఆ పని రాక్షసుడు పెడుతున్న ఈ కష్టం రేపు స్క్రీన్ మీద అద్భుతంగా మారుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ 5 అవతారాల వెనుక ఉన్న అసలు మ్యాజిక్ ఏంటో తెలియాలంటే మాత్రం కొన్నాళ్లు ఆగాల్సిందే.






